విలేకరులు కావలెను

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



టీవీ రిపోర్టర్లు కావలెను

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు ఆదివారం 09-02-2025 సంపుటి : 11 సంచిక : 33 పేజీలు : 8 వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# గల్లీతో పాటు ఢిల్లీలో అధికారం



## 27 ఏళ్ల తర్వాత కమల వికాసం

### ఆప్ కు ఊహించని తీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8, గల్లీల్లో కాదు.. ఢిల్లీలో కింగ్ ఎవరో తేలిపోయింది. దేశ రాజధాని ఎవరి అడ్డానో డిసైడ్ అయింది. హస్తిన కాషాయదళం వశమైంది. 27 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. 1993లో గెలిచిందే ఆఖరు. ఆ తర్వాత అధికారం అందని ద్రాక్షే అయింది. మళ్లీ ఇన్నాళ్లకు హస్తినలో పగ్గాలు కాషాయదళం చేతికి వచ్చాయి. 2013లో మ్యాజిక్ ఫిగర్ కు దగ్గరగా వచ్చినా వర్కవుట్ కాలేదు. కానీ ఇప్పుడు మాత్రం విక్టరీ కొట్టింది. అధికారాన్ని మరోసారి నిలుపుకొనేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి ఇచ్చిన హామీల డోస్ పని చేయకుండా పోయింది.ఢిల్లీలో 27 ఏళ్లుగా పవర్ లెస్‌గా ఉన్న కమలం పార్టీ ప్రచారం చివరి రోజు ఏకంగా 22 రోడ్ షోలు నిర్వహించింది. కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టినా ఢిల్లీ అసెంబ్లీలో ఎందుకు పట్టు సాధించలేకపోతున్నామన్న ఆలోచన బీజేపీలో కనిపించింది. అందుకే ఈసారి ఢిల్లీ పీఠం ఎక్కాల్సిందేనన్న కసి కాషాయదళంలో పెరిగింది. కేజ్రీవాల్ టార్గెట్‌గా ప్రధాని మోడీ దగ్గర్నుంచి కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంల దాకా ప్రచారాన్ని హోరెత్తించారు. శీష్ మహల్ అంటే కేజ్రీవాల్ కట్టుకున్న అద్దాల మేడ సంగతి తేలుస్తామన్నారు. అన్నట్లుగానే కాషాయదళం కథ మార్చేసింది. ఢిల్లీలో పట్టు నిలుపుకొంది. కచ్చితంగా గెలవాల్సిన టైమ్‌లో సత్తా చాటింది.ఢిల్లీ ఎన్నికల్లో చక్రం తిప్పాలన్న ఆప్ పార్టీకి షాక్ తగిలింది. బీజేపీ చేతిలో దారుణంగా ఓడిపోయింది. అన్నా హజారే అడుగు సిద్ధాంతాలతో రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్‌కు పరాభవం తప్పలేదు. బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ చేతిలో ఓడిపోయారు. ఆయనే కాదు ఆప్ కీలక నేతలు సిసోడియా, సౌరభ్ భరద్వాజ్‌లకు కూడా ఓటమి తప్పలేదు. ఏకచక్రాధిపత్యం ప్రదర్శించిన ఆప్ ఓటమికి కారణాలు చాలానే ఉన్నాయి. 2020 ఎన్నికల్లో బీజేపీని సింగిల్ డిజిట్‌కు పరిమితం చేసిన కేజ్రీవాల్ పార్టీ ఇప్పుడు మాత్రం చేతులెత్తేసింది. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలన్నట్లుగా ఆమ్ ఆద్మీ పార్టీ పతనానికి కూడా చాలా రీజన్స్ పని చేశాయి. 1. ప్రభుత్వ వ్యతిరేకత

2015 అలాగే 2020 ఎన్నికల్లో ఢిల్లీలో ఆప్ ఘన విజయాలు సాధించింది. తొలి రెండు టర్మ్ లలో హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ రంగాల్లో అద్భుతమైన పనితీరు చూపింది. కరెంట్ అలాగే వాటర్ బిల్ సబ్సిడీలు మొదట్లో ఓటర్లను బాగానే సంతోషపెట్టాయి. మరోవైపు లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించినా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు వచ్చే సరికి మాత్రం పట్టు సాధించడంలో ఇబ్బంది పడింది. కాలం గడుస్తున్నా కొద్దీ ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ రోజురోజుకూ తగ్గడం, ఇచ్చిన హామీలు నెరవేరకపోవడం ఢిల్లీ ఓటర్లను పునరాలోచించుకునేలా చేశాయి. కేంద్రంలోని ఃఏఖ ప్రభుత్వం తమకు అడ్డంకులు సృష్టిస్తోందని ంంఖ చెబుతూ వచ్చింది. గత పదేళ్లలో ఇలాంటి ఆరోపణలను ఓటర్లు పట్టించుకోలేదు. బీజేపీ డబుల్ ఇంజిన్ హామీ ఆకర్షించడంతో ఈసారి హస్తిన ఓటర్లు కమలానికి పట్టం కట్టారు.

2. శీష్ మహల్

ఎన్నికలకు ముందు నుంచే అరవింద్ కేజ్రీవాల్ పై బిజెపి వ్యూహాత్మకంగా ముప్పేట దాడి షురూ చేసింది. శీష్ మహల్ పై ఫోకస్ పెట్టింది. కేజ్రీవాల్ అధికారంలో ఉన్నప్పుడు రెనోవేషన్ చేసిన సీఎం నివాసాన్ని టార్గెట్ చేస్తూ జనంలోకి తీసుకెళ్లింది. రెనోవేషన్ పై కాగ్ నివేదిక కూడా ఇవ్వడం బీజేపీకి కలిసి వచ్చింది. సీఎం నివాసం పునరుద్ధరణ పని మొదలు పెట్టినప్పుడు ప్రాథమిక అంచనా 7.91 కోట్లుగా తేలగా, 2020లో పని అప్పగించినప్పుడు అది 8.62 కోట్లకు పెరిగింది. అయితే 2022లో ఆ అద్దాల మేడ పని పూర్తి చేసే సమయానికి, ఖర్చు 33.66 కోట్లకు పెరిగింది. దీనికి కౌంటర్ గా ఆప్ చేసిన వాదన జనం ముందు నిలబడలేకపోయింది. కామన్ మ్యాన్ పాలిటిక్స్ అంటూ రాజకీయాల్లోకి వచ్చి ఇలాంటి భవనం సీఎంకు ఎందుకన్న చర్చ జనంలో సాగేలా చేయడంలో బీజేపీ సక్సెస్ అయింది. అందుకే ఆమ్ ఆద్మీ ఓటమికి ఇది కూడా ముఖ్య కారణమైంది.

3. లిక్కర్ పాలసీ

ఢిల్లీలో రద్దైన లిక్కర్ పాలసీ చుట్టూ ఒక దశలో తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. సీఎంగా ఉన్న కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం హోదాలో మనీష్ సిసోడియా సహా ఇతర ఆప్ నేతలు జైలుకు కూడా వెళ్లొచ్చారు. ఢిల్లీ కొత్త పాలసీలో భాగంగా లిక్కర్ బాటిళ్లపై ఒక బాటిల్ కొంటే మరొకటి ఫ్రీ ఆఫర్ తేవడాన్ని బీజేపీ తప్పుబట్టింది. కేజ్రీవాల్ ప్రభుత్వం ఢిల్లీని తాగుబోతుల సిటీగా మారుస్తోందని బిజెపి చేసిన ఆరోపణలు జనంలోకి బాగానే వెళ్లాయి. లిక్కర్ పాలసీలో ఎలాంటి అవినీతి జరగలేదని, ప్రతీకార రాజకీయాల కోసమే అరెస్ట్ చేశారని ఆప్ నేతలు సమర్థించుకున్నారు. కానీ అవేవీ జనం ముందు నిలబడలేదు. పైగా కేజ్రీవాల్, సిసోడియా అరెస్టుతో ఢిల్లీలో ఆప్ సర్కార్ లో అలజడి పెరిగింది. అతిషీని సీఎం చేశారు. సరిగ్గా ఎన్నికలకు కేజ్రీవాల్ 5 నెలలు తీహార్ జైలులో ఉన్నారు. అటు సిసోడియా అయితే ఏకంగా ఏడాదిన్నర జైలు జీవితం గడిపారు. దీంతో 2020లో ఆప్ ఇచ్చిన హామీలు అటకెక్కాయి. కోర్టులు కేసులు, చిక్కుల్లో పడడంతో రాజకీయంగా ముందడుగు వేయలేకపోయారు.

# మోడీపై నమ్మకంతో బిజెపి గెలుపు

## ఢిల్లీ ఫలితాలపై చంద్రబాబు వ్యాఖ్య



అమరావతి,ఫిబ్రవరి8 ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఉన్న నమ్మకంతోనే దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దిల్లీ ఎన్నికల ఫలితాలపై ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. దిల్లీ ప్రజలు సరైన సమయంలో సరైన పార్టీని ఎన్నుకున్నారన్నారు. '1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఆర్థిక సంస్కరణలను తెలుగుబిడ్డ పీవీ తీసుకువచ్చారు. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగింది. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుంది.. మౌలిక వసతులు వస్తాయి. తెలుగు రాష్ట్రాల్లో 3వేల డాలర్ల (సుమారు రూ.2.63 లక్షలు) తలసరి ఆదాయం ఉంది. బిహార్‌లో తలసరి ఆదాయం ఇంకా 750 డాలర్లే ఉంది. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లాం. మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయి. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకం. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలికినట్టే. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ తలసరి ఆదాయం పెరిగింది. స్థిరమైన పాలన, పాలసీలు, గ్రోత్ గుజరాత్ అభివృద్ధికి కారణం. కొందరు నాయకులు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతి చేస్తున్నారు. కొందరు నేతల వల్ల రాజకీయాల్లో కాలుష్యం పెరుగుతోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# ఢిల్లీని అభివృద్ధి చేస్తాం



## ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జెండా ఎగిరింది.. 27 ఏళ్ల తర్వాత కాషాయ పార్టీ దేశ రాజధానిలో తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకుంది.. 12 ఏళ్లుగా ఢిల్లీని పాలించిన ఆప్.. ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. ఈ ఎన్నికలు మరోసారి కాంగ్రెస్‌కు తీవ్ర నిరాశను మిగిల్చాయి. కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవలేదు.. ఢిల్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఆప్, బీజేపీ మధ్యే ఉంటుందని మొదటి నుంచి అంతా భావించారు.. చివరకు అదే జరిగింది.. ఒకప్పుడు ఢిల్లీ ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన కాంగ్రెస్.. ఈసారి ఏమైనా ఊహించని ఫలితాలు సాధిస్తుందేమో అనుకున్నారు ఆ పార్టీ నేతలు.. కానీ.. అసలు పోటీ కూడా ఇవ్వలేకపోయింది.. 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీలో బీజేపీ 47 సీట్లలో ఆధిక్యంలో ఉండగా.. ఆమ్ ఆద్మీ పార్టీ 23 స్థానాల్లో ముందంజలో ఉంది.. కాగా.. ఢిల్లీలో బీజేపీ తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకోవడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. అభివృద్ధి, సుసంపన్న పాలన గెలిచిందంటూ పేర్కొన్నారు.ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, అభివృద్ధి, సుసంపన్న పాలన గెలిచిందని ట్వీట్ చేశారు ప్రధాని మోదీ. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చేసింది. ఆప్ ప్రభంజనానికి చెక్ పెడుతూ బీజేపీ ఢిల్లీ పీఠాన్ని అధిరోహించేందుకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా పీఎం మోదీ ట్విట్టర్ వేదికగా ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. జనశక్తి సర్వోన్నతం.. అభివృద్ధి గెలిచింది, సుసంపన్న పాలన గెలిచింది. ఢిల్లీలోని నా అన్నదమ్ములూ, అక్కచెల్లమ్మలకు చారిత్రక విజయం అందించినందుకు నా వందనం.. అభినందనలు అంటూ ట్వీట్‌లో పేర్కొన్నారు.మీరు అందించిన అపారమైన ఆశీర్వాదం, ప్రేమకు హృదయ పూర్వక కృతజ్ఞతలు అని ట్వీట్ లో పేర్కొన్నారు. ఢిల్లీలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు, ఇక్కడి ప్రజల జీవన విధానంలో ఎలాంటి లోటు లేకుండా పనిచేస్తాం.. ఇది మా హామీ అన్నారు. అదేవిధంగా.. అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణంలో ఢిల్లీ కీలక పాత్ర పోషించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.

# కేంద్రం బకాయిలు త్వరితగతిన విడుదల చేయాలి:డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:వివిధ ఆర్థిక వనరుల బకాయిలను త్వరిత గతిన విడుదల చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు విజ్ఞప్తి చేశారు. శనివారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె నివాసగృహం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి రాష్ట్రానికి కేంద్రము నుంచి వివిధ అంశాల్లో రావలసిన ఆర్థిక వనరులకు సంబంధించి విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ అంశాలకు సంబంధించి రాసిన లేఖలను సైతం ఆమెకు అందజేశారు.వివిధ కార్పొరేషన్‌లు, ఎస్ పి వి ల ఋణ పునర్వ్యవస్థీకరణ ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ. 4,08,48,54,461 తిరిగి చెల్లింపును వేగవంతం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద, విభాగం 94(2) ప్రకారం, తెలంగాణకు రావలసిన వెనుకబాటుగా ఉన్న జిల్లాల కోసం ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రంగా ప్రయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటు సరిచేయాలని విజ్ఞప్తి చేశారు.ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని విభాగం 56(2) ప్రకారం రూ. 208.24 కోట్లు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు అందుకోవలసిన మొత్తానికి సంబంధించిన అంశం పైన చర్చించారు.



# 10న చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం

## విజన్ డాక్యుమెంట్ తదితర అంశాలపై చర్చ

అమరావతి,ఫిబ్రవరి8:ఏపీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఈ నెల 10వ తేదీన సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరుగనున్నది. 229, 230 వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా గత ఏడాది అక్టోబరు 17 తేదీన ఎస్ఎల్ బీసీ సమావేశం జరిగింది. ఎల్లుండి జరగబోయే సమావేశంలో వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలు, పీ4 విధానం అమలు అంశాలపై ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది.ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై సమీక్ష, 228 వ బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, యాక్షన్ టేకెన్ రిపోర్టు పైన ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. టిడ్కో ఇళ్లు, డ్వాక్రా రుణాలు, ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, పీఎం స్వానిధి లాంటి కేంద్ర పథకాలపైనా సమీక్షించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ నెట్వర్క్ డిజిటల్ జిల్లాల అంశంపైనా ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర శాఖల మంత్రులు.. ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

# మోడీపై విశ్వాసం మరోమారు రుజువైంది

## ఢిల్లీ ఫలితాలపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్య

అమరావతి,ఫిబ్రవరి8: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయాన్ని అందుకోవడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఢిల్లీలో బీజేపీ విజయంపై స్పందించిన జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై విశ్వాసం మరోమారు రుజువైందన్నారు.. 2047 నాటికి మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా నరేంద్ర మోడీ చిత్తశుద్ధితో పరిపాలన సాగిస్తున్నారు. సంక్షేమాన్ని విస్మరించని అభివృద్ధి కార్యక్రమాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు ఇస్తున్నారు. నరేంద్ర మోడీ నిర్దేశిరచిన లక్ష్యాన్ని అందుకోవడంలో దేశ రాజధాని ఢిల్లీ పాత్ర అత్యంత కీలకంగా పేర్కొన్నారు..ఈ తరుణంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమి ఘన విజయం సాధించడం స్వాగతించదగ్గ పరిణామం అన్నారు పవన్ కల్యాణ్.. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా దేశ రాజధానిలో సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయికి చేరతాయి. ఢిల్లీ అభివృద్ధికి, దేశ రాజధానిలోని ప్రజల శ్రేయస్సు, సంక్షేమం కోసం వికసిత సంకల్ప్ పత్రం ద్వారా బీజేపీ ఇచ్చిన హామీలు ప్రజల మెప్పు పొందాయి. నరేంద్ర మోడీపై ఢిల్లీ ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతీక అక్కడి ఘన విజయం. ఆర్థిక అవకతవకలకు ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాల అమలు, పరిపాలన సాగుతాయని అక్కడి ప్రజలు విశ్వసించారు. కేంద్ర హోం శాఖామాత్యులు అమిత్ షా.. దేశ రాజధాని ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకొన్నారు. ఆయన రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలను ఇచ్చాయి. కేంద్ర ఆరోగ్య శాఖామాత్యులు, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా.. కూటమిని ముందుకు తీసుకువెళ్లడంలో సఫలీకృతులయ్యారని పేర్కొన్నారు.. ఇక, ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో విజయానికి మూల కారకులైన ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జేపీ నడ్డా, బీజేపీ, దాని మిత్ర పక్ష నాయకులకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ.. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు..

# సంపాదకీయం

ఆదివారం 09-02-2025

## ప్రపంచాన్ని కుదిపేస్తున్న డీప్ సీక్

డీప్ సీక్ మార్కెట్ లోకి రావడంతోనే సంచలనం రేపింది. వస్తూనే అమెరికా స్టాక్ మార్కెట్ ను గడగడలాడించింది. దీంతో యూఎస్ టెక్ స్టాక్ లను భారీగా అమ్ముకోవాల్సి వచ్చింది. డీప్ సీక్ దెబ్బకు ఎన్విడియా, ఒరాకిల్ తో సహా అనేక మంది బిలియనీర్లు భారీ నష్టాల భారిన పడ్డారు. ఒక రకంగా చెప్పాలంటే చైనా కు చెందిన డీప్ సీక్ ఏఐని చూసి అమెరికా కూడా భయపడింది. చైనాకు చెందిన లియాంగ్ వెన్ ఫెంగ్ అనే వ్యాపారవేత్త ఏఐ కంపెనీ డీప్ సీక్ ఏర్పాటు చేశారు. చైనా తక్కువ ఖర్చుతో డీప్ సీక్ ఏఐని తయారు చేసి ఉచితంగా అందించింది. దీంతో ప్రపంచంలోని టాప్ టెక్ కంపెనీల స్టాక్ పతనమయ్యాయి. ఇంతటి సంచలనం రేపిన డీప్ సీక్ ఏఐ వాడకాన్ని పలు దేశాలు నిషేధించాయి. చైనా తీసుకువచ్చిన డీప్ సీక్ ఏఐ ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పరిశ్రమను కుదిపేసింది. చాట్ జీటీపీకి ప్రధాన ప్రత్యామ్నాయంగా తెరపైకి వచ్చింది. కానీ కొద్ది రోజుల్లోనే ఈ చైనీస్ స్టార్టప్ అనేక నియంత్రణ సంస్థల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంది. మన దేశంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ తన ఉద్యోగులను డీప్ సీక్ వాడవద్దని హెచ్చరించింది. దీని వల్ల సమాచార గోప్యతకు ప్రమాదం ఏర్పడవచ్చని హెచ్చరించింది. ఈ టూల్ వినియోగించడం వల్ల డేటా లీక్ అవుతుందని భావిస్తోంది. మనతో మరికొన్ని దేశాలు కూడా డీప్ సీక్ ఏఐని నిషేధిస్తూ చర్యలు తీసుకున్నాయి. దానిపై పూర్తిస్థాయిలో లేదా ప్రభుత్వ వినియోగ నిషేధం ఉన్న దేశాలు వివరాలు ఇలా ఉన్నాయి. అమెరికాకు ధీటుగా చైనాను నిలిపేందుకే కొత్త చాట్ బాట్ రూపొందించినట్టు చెప్పాడు. డీప్ సీక్ ఉత్పాదక ఏఐ మోడల్ రిలీజ్ వల్ల అమెరికాలోని టెక్ స్టాక్ లలో భారీ అమ్మకాలు జరిగాయి. ప్రముఖ చిప్ కంపెనీ అయిన ఎన్విడియా దాదాపు 600 బిలియన్లు నష్టపోయింది. ఓరాకిల్ చైరమ్ లారీ ఎల్లిసన్ కు 27.6 డాలర్లు, ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ కు 20.8 బిలియన్ డాలర్ల నష్టం కలిగిందిఇప్పటికే చైనా ఏఐపై అనేక విమర్శలు వచ్చాయి. దాని వల్ల దేశ భద్రతకు ప్రమాదం కలుగుతుందంటూ పలు దేశాలు నిషేధం విధించాయి. ఇప్పుడు మరో కొత్త విషయం ప్రపంచాన్ని షాక్ కు గురి చేస్తోంది. డీప్ సీక్ ఏఐని వాడుకుని హ్యాకర్లు అనేక దారుణాలకు పాల్పడే అవకాశం ఉందని చెబుతున్నారు. తాజా చెక్ పాయింట్ నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించారు. డీప్ సీక్ తన కొత్త ఆర్ఐ ఏఐ మోడల్ ను ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసింది. దీన్ని అనేక మంది యూజర్లు ఇన్ స్టాల్ చేసుకున్నారు. డీప్ సీక్ ఏఐ సేవలను ప్రశంసించారు. ఇదే సమయంలో హ్యాకర్ల కన్ను డీప్ సీక్ ఏఐపై పడింది. వారు దాని సేవలను పూర్తిగా దుర్వినియోగం చేసే అవకాశం ఉందని సమాచారం. ఎందుకంటే హ్యాకర్ కమ్యూనిటీ ప్రస్తుతం డీప్ సీక్, క్వెన్ ద్వారా హానికరమైన కంటెంట్ ను డెవలప్ చేయడానికి ఏఐ సాధనాలను ఉపయోగిస్తున్నారు.ఏఐ టెక్నాలజీ కారణంగా అన్ని రంగాలలో పనులు మరింత సులభమయ్యాయి. ఏ సమస్యకైనా చిటికెలో పరిష్కారం చూపుతున్నాయి. దీనితో అనేక కంపెనీలు ఏఐ సేవలపై ఆధారపడుతున్నాయి. మనుషులకంటే వేగంగా, తప్పులు లేకుండా సమస్యలను పరిష్కరించడం దీని ప్రత్యేకత. అయితే కొత్త ఏఐ మోడళ్లపై అప్రమత్తంగా ఉండాలని భద్రతా నిపుణులు చెబుతున్నారు. చెక్ పాయింట్ సాఫ్ట్ వేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ విడుదల చేసే వార్షిక నివేదికను చెక్ పాయింట్ నివేదిక అంటారు. సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన అనేక విషయాలను దీనిలో ఉంటాయి. డీప్సీక్ ఏఐ మోడల్ని డీప్సీక్ ఆర్1 అని పిలుస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటిటేటివ్ ఫైనాన్స్లో స్పెషలైజేషన్ చేసిన ఇంజినీర్, ఎంటర్ప్రెన్యూర్ లియాంగ్ వెన్ఫెంగ్ 2023లో ఈ డీప్సీక్ని స్థాపించారు. డీప్సీక్ సృష్టించడానికి ముందు, ఆయన ఆర్థిక డేటాను విశ్లేషించడానికి ఏఐని ఉపయోగించే హెడ్జ్ ఫండ్కు నాయకత్వం వహించారు.ఇప్పుడు లియాంగ్ బృందంలో అగ్రశ్రేణి చైనా విశ్వవిద్యాలయాలకు చెందిన గ్రాడ్యుయేట్లు ఉన్నారు. ఈ కంపెనీ ఓపెన్సోర్స్ ఏఐ మోడల్స్ను డెవలప్ చేసింది. వాటిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న డెవలపర్స్కి ఇచ్చింది. వారు తమ టెక్నాలజీని మెరుగుపరుచుకునేందుకు డీప్సీక్ ఆర్ని వాడుకుంటున్నారు.డీప్సీక్ సంచలనంగా మారడంతో దానిని ఇప్పుడు ఓపెన్ఏఐకి చెందిన చాట్జీపీటీతో పాటు ఇతర ఏఐ మోడల్స్తో పోల్చుతున్నారు. ప్రాంప్ట్కి సమాధానం ఇచ్చే ముందు రీజనింగ్ కూడా ఇస్తుండటం.. ఇతర మోడల్స్కి డీప్సీక్ ఆర్1కి మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం. సక్సెస్ఫుల్ ఓపెన్ఏఐ టెక్నాలజీతో ఇది సమానంగా పనిచేస్తుందని సంస్థ చెబుతోంది.ఇక్కడ అసలు విషయం ఏంటంటే.. మోస్ట్ సక్సెస్ఫుల్ ఏఐ మోడల్స్ని రన్ చేసేందుకు సంస్థలు బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తుంటే, వాటిల్లో సగం కూడా ఖర్చు చేయకుం డానే ఏఐ మోడల్స్ని తీసుకొచ్చింది డీప్సీక్.అంతేకాదు, ప్రత్యర్థి మోడల్స్తో పోల్చితే తన ఆర్ఐ.. మాథ్స్, అండ్ ఆన్సర్ పర్ఫార్మెన్స్లో చాలా బెటర్ అని డీప్సీక్ చెబుతోంది. ప్రపంచ వ్యాప్తంగా సైబర్ దాడులలో 44 శాతం పెరుగుదల నమోదైందని తాజా నివేదికలో తెలిసింది.పంచంలోనే డీప్ సీక్ ఏఐని నిషేధించిన మొదటి దేశం ఇటలీ.

# గులాబీ బాస్‌కు ఓటమి భయం..!

హైదరాబాద్, ఫిబ్రవరి 8, తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల వేడి రాజుకుంటున్నా రెండు సార్లు అధికారం చెలాయించిన బీఆర్ఎస్‌లో మాత్రం చలనం కనిపించడం లేదు. తమకు అంతో ఇంతో పట్టున్న కరీంనగర్ నుంచి తాము పోటి చేస్తామని పలువురు ఆశావహులు ముందుకొస్తున్నా.. గులాబి బాస్ మాత్రం పోటీకి ససేమిరా అంటున్నారంట. ఏ ఎన్నికలు అయినా ఉప ఎన్నికలు అయినా సై అంటూ గేరు మార్చి స్పీడ్ పెంచే కారు పార్టీలో ఈ సారి మాత్రం అసలు కదలికే కనిపించడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పర్వం కొనసాగుతున్నా.. ఆ పార్టీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఇప్పటికీ ఇంకా సైలెంట్‌గా ఉండడానికి కారణం ఏంటి?తెలంగాణ రాష్ట్రం లో ఖాళీ అయిన రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకి నోటిఫికేషన్ విడుదల అయ్యింది. నామినేషన్ల పర్వం కొనసాగుతుంది.. అయితే ఆ ఎన్నికలతో తమకేం సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారు గులాబీ పార్టీ పెద్దలు.. లోక్‌సభ ఎన్నికల ఫలితాల ఎఫెక్ట్‌తో.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ అంటే భయపడి పోతున్నట్లు కనిపిస్తున్నారు. నామినేషన్ల పర్వం కొనసాగుతున్న ఇప్పటికి పోటీ చేసే విషయంలో స్పష్టత ఇవ్వడం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా పరాజయం పాలైతే ఆ ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై మరింత రిఫ్లెక్ట్ అవుతుందన్న ఆందోళనతో ఈ ఎన్నికలకు దూరంగా ఉండాలని భావిస్తున్నారంట.వాస్తవానికి పట్టభద్రులు, ఉపాధ్యాయులకి పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేసిందేమి లేదు. ముఖ్యంగా ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. రెండు సార్లు అధికారంలో ఉన్న పట్టభద్రుల సమస్యలు తీర్చడంలో బిఆర్ఎస్ పూర్తిగా విఫలం అయ్యిందన్నది కాదనలేని వాస్తవం.. ఇది గత ఎమ్మెల్సీ ఎన్నికలలోనే రుజువు అయ్యింది. శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక ఉండాలని అధికారం లో ఉన్న బీఆర్ఎస్‌ని కాదని పెద్దాయన జీవన్ రెడ్డి కి పట్టం కట్టారు కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఓటర్లు.అధికారం లో ఉన్నప్పుడే పట్టభద్రులు తిరస్కరించడంతో.. ఈసారి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయాలంటేనే ఆమడ దూరంలో ఉంటుంది బీఆర్ఎస్.. అసెంబ్లీ ఎన్నికలలో పరాజయంతోనే కుంగి పోయిన కారు పార్టీకి పార్లమెంటు ఎన్నికలలో కోలుకోలేని దెబ్బ తగిలింది. ఒక్క ఎంపీ సీటు కూడా గెలుచుకోలేక గుండుసున్నాకే పరిమితం అయ్యింది. రెండు సార్లు అధికారం వెలగపెట్టిన ఆ పార్టీకి సగం లోక్‌సభ స్థానాల్లో డిపాజిట్లు కూడా దక్కలేదంటే.. ప్రజలు ఆ పార్టీని ఏ స్థాయిలో తిరస్కరించారో అర్థమవుతుంది.ఆ దెబ్బతో పార్లమెంటు ఎన్నికల తరువాత గులాబాస్ కెసిఆర్ పూర్తిగా ఫాంహౌస్ కే పరిమితం అయ్యారు. ఆయన అధికారం లో ఉన్నప్పుడు ఏనాడు కూడా బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణం పై దృష్టి పెట్టలేదు. ఎవరిని నిలబెట్టినా తన ముఖం చూసి ఓటేస్తారన్న ఓవర్ కాన్ఫిడెన్స్‌తో సంస్థాగతం పార్టీని బలోపేతం చేయాలన్న అంశాన్నే పట్టించుకోలేదు. ఆ ప్రభావం ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. గతంలో బీఆర్ఎస్‌లో చేరడానికి నేనంటే నేనని పోటీ పడి వచ్చిన నాయకులు ఇప్పుడు నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఉద్యమం సమయం నుంచి ఆ పార్టీతో ఉన్న వారు తప్ప అధికారాన్ని చూసి వచ్చి చేరిన వారంతా కారు దిగేసి ఎవరి దారి వారు చూసుకుంటున్నారు.పార్లమెంటు ఎన్నికల తరువాత కేసీఆర్ ప్రజలకు దూరమవ్వడంతో.. బీఆర్ఎస్ పార్టీ జవసత్వాలు లేకుండా తయారైంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు ఎంత బూస్టప్ ఇవ్వడానికి ట్రై చేస్తున్నా.. వలసలు మాత్రం ఆగడం లేదు. ఉన్న నాయకులు, కేడర్ కూడా పార్టీ పిలుపు ఇస్తే తూతూ మంత్రంగా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇంత జరుగుతున్నా బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణం కోసం ఒక్కటంటే ఒక్క మీటింగ్ కూడా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల ఓటమి తరువాత నిర్వహించలేకపోయారు. అటు చూస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెలాఖరులో భారీ బహిరంగసభ అంటున్నారు. ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయి. అదే రోజు ఫలితాలు వెలువడతాయి. అంటే 28 రోజులు మాత్రమే ఉండే ఫిబ్రవరి నెల ఆఖరులో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుంది. మరి అటువంటప్పుడు కేసీఆర్ భారీ బహిరంగ సభ ఎలా పెడతారో? అన్న డౌట్లు గులాబీ శ్రేణుల్లోనే వ్యక్తమవుతున్నాయి.ఏడాది నుంచి కేసీఆర్ ఫాం హౌస్‌కే పరిమితమై .. అప్పుడప్పుడు స్టేట్‌మెంట్లకు పరిమితమవుతుండటంతో గులాబీ కేడార్ ఆయన్ని నమ్మే పరిస్థితి లేకుండా పోయింది. అది గ్రహించే అసలు ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సంగతే మర్చిపోయినట్లు కేసీఆర్ వ్యవహరిస్తున్నారంట. స్థానిక సంస్థలు సమీపించడానికి ముందు ఎమ్మెల్సీ పోరులో నిలబడి అంతో ఇంతో సత్తా చాటుకుంటే పార్టీకి జవసత్వాలు వచ్చేవని.. అయితే ఆయన అసలుకే కాడె వదిలేయడం కేడర్‌కు మింగుడు పడటం లేదంట. దాంతో క్యాడర్ కూడా అధిష్టానం లేని పట్టింపు మాకేం అనుకుంటున్నారో ఏమో అసలా ఎన్నికల గురించి ఆలోచించడమే మానేశారు.తెలంగాణలో బీఆర్ఎస్ గ్రౌండ్ లెవల్ నుండి బలంగా ఉండేది. ఉద్యమ పార్టీ నుంచి పొలిటికల్ పార్టీగా మారడంతో గట్టి క్యాడరే ఉంది. అయితే ఇప్పుడు కార్యకర్తలకి దిశానిర్దేశం చేసేవారే కరువయ్యారు. అటూ కేసీఆర్ పూర్తిగా రెస్ట్‌లో ఉండడం.. దిశానిర్దేశం చేయాల్సిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి కేసులతో అవినీతి మరకలు అంటుకోవడం.. ఆయన పార్టీ బలోపేతం కంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించడానికే ప్రాధాన్యత ఇస్తుండటం.. కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ స్కాం కేసులో ఇరుక్కుని జైలుకి వెళ్ళిరావడం ఇప్పుడు బీఆర్ఎస్ ని పూర్తిగా డిఫెన్స్‌లో పడేసిందని చెప్పవచ్చు..ఇలాంటి పరిస్థితుల్లో కేడర్‌ని యాక్టివ్‌గా ఉంచాలంటే ఏదో ఒక యాక్టివిటీ కావాలి. ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపోటములు ఎలా ఉన్నా పోటీ చేస్తే పార్టీకి పునరుజ్జీవం వస్తుందని పార్టీ శ్రేణులు భావించాయి. అయితే ఎలాగూ పట్టభద్రులు గత ఎన్నికలలో కొర్రు కాల్చి వాతలు పెట్టారు. వారికి ఇస్తాన్న నిరుద్యోగ భృతి ఎలాగూ ఇవ్వలేదు. ఉద్యోగాల నోటిఫికేషన్లు వేయలేదు. ఇంకా పట్టభద్రులు మనకేం అండగా ఉంటారనుకున్నారేమో గులాబీ బాస్ ఎప్పటిలాగే తన నిర్ణయం తాను తీసేసుకోవడంతో కేడర్ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతుంది.కరీంనగర్ మాజీ మేయర్, సివిల్ సప్లై కార్పోరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తాను పోటీ చేస్తానని ముందుకు వచ్చినా కేసీఆర్ గ్రీన్ సిగ్నెల్ ఇవ్వడం లేదంట. ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డారు. హరికృష్ణ తన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ గా పోటీ చేయడానికి ముందుకు వచ్చి నాలుగు నెలల ముందు నుండే పట్టభద్రుల ఓటర్లను కలుస్తున్నారు. పట్టభద్రుల్లో హరికృష్ణకి పాజిటివ్ నెస్ ఉండడంతో బీఆర్ఎస్ నేతలు తమ పార్టీ తరుపున హరికృష్ణ బరిలో ఉంటే గెలిచే అవకాశం ఉందని కెటిఆర్, హరీశ్‌రావుల దృష్టికి తీసుకెళ్లారంట. వారు ఆ విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తే.. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎట్టి పరిస్థితుల్లో పోటీ చేసే అవకాశం లేదని ఆయన కుండబద్దలు కొట్టినట్లు చెప్పేశారంట. కేసీఆర్ దానికే ఫిక్స్ అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ భవిష్యత్తు ఎలా ఉండబోతుందో? ఇప్పటి నుంచే పార్టీ కేడర్ ఊహించేసుకుంటుందంట.

# గజ్వేల్ లో ఎవరి బలం ఎంత

మెదక్, ఫిబ్రవరి 8 ఫిబ్రవరిలో భారీ బహిరంగసభ పెట్టుకుందాం అని కేసీఆర్ ఇటీవల తన ను కలిసిన పార్టీ నేతలకు చెప్పారు. ఆ బహిరంగసభ గజ్వేల్‌లోనే అని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఇంకా తేదీ ఖరారు చేయలేదు. కాంగ్రెస్ కూడా గజ్వేల్ లోనే బహిరంగసభకు ప్లాన్ చేస్తోంది. కులగణనను సక్సెస్ చేసినందుకు ఈ సభను నిర్వహించాలని అనుకుంటున్నారు. దీంతో గజ్వేల్ వేదికగా రెండు పార్టీలు రాజకీయంగా యుద్ధానికి దిగడం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణలో రాజకీయ పోరాటం ఓ రేంజ్ కు చేరే సూచనలు కనిపిస్తున్నాయి. తాను గొప్పగా పరిపాలిస్తున్నారని చరిత్రలో మిగిలిపోయే నిర్ణయాలను ఎస్సీ వర్గీకరణ, కులగణన ద్వారా తీసుకున్నామని నమ్ముతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పేరుతో రెండు బహిరంగసభలకు ప్లాన్ చేసింది. గజ్వేల్, సూర్యాపేటలో కాంగ్రెస్ బహిరంగ సభలు ప్లన్ చేస్తోంది. సభలకు ముఖ్య అతిథులుగా రాహుల్, ప్రియాంక , ఖర్గే వస్తారని.. గజ్వేల్ లో ఎస్సీ వర్గీకరణ సభ, సూర్యాపేటలో బీసీ కులగణన బహిరంగ సభలు పెడతామని మీడియాకు లీకులు ఇచ్చారు. గజ్వేల్ లో సభ పెట్టాలనే ప్రతిపాదన మాత్రం ఆసక్తికరం అనుకోవచ్చు. అదే సమయంలో కాంగ్రెస్ అగ్రనేతలందరూ వస్తారని చెబుతున్నారు. ఇటీవల ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌కు జనగామకు చెందిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు వచ్చారు. వారితో కేసీఆర్ సమావేశమయ్యారు. ఫిబ్రవరి చివరలో బహిరంగ సభ ఏర్పాటు చేద్దామని వెల్లడించారు. తెలంగాణ శక్తి ఏంటో చూపిద్దామని కేడర్ కు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తూండటంతో పార్టీని యాక్టివ్ చేయడానికి కేసీఆర్ బహిరంగసభకు ప్లాన్ చేశారు. ఇటీవల తనను కలిసిన క్యాడర్ కు అదే చెప్పారు. కేటీఆర్, కవిత, హరీష్‌రావు ప్రజల్లో ఉన్నా కేసీఆర్ తెరపైకి వస్తే వచ్చే ఊపు వేరు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రంగంలోకి దిగాల్సిన సమయం వచ్చిందని కేసీఆర్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. దాదాపు 5 లక్షల మందితో బహిరంగ సభకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. కేసీఆర్-హరీష్‌రావు నియోజకవర్గాలు పక్కపక్కనే ఉండడంతో జనాన్ని భారీగా సమీకరించవచ్చని భావిస్తోంది. ఈ సభ సక్సెస్ అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయన్నది కారు పార్టీ కీలక నేతల అంచనా.రేవంత్ రెడ్డి సీఎంగా యాక్టివ్ గా ఉండగా.. కేసీఆర్ ప్రతిపక్ష నేతగా ఫామ్ హౌస్ కే పరిమితయ్యారు. ఇప్పటికి పదిహేను నెలలే రేయింది రేవంత్ అధికారంలోకి వచ్చి. అందుకే కొంత సమయం ఇద్దామని కేసీఆర్ సైలెంట్ గా ఉన్నారు.. ఇప్పుడు స్థానిక ఎన్నికలు కూడా రావడంతో ఇక రంగంలోకి దిగాల్సిన సమయం వచ్చిందని భావిస్తున్నారు. అంటే ఇరువురు ఇక తమ దంగల్ ను గజ్వేల్ నుంచి ప్రారంభిస్తారు. ఇక తెలంగాణ రాజకీయం ఈ స్థానిక ఎన్నికల నుంచే వేడి మీద సాగనుంది.

# చెరువుల ఆక్రమణ...తర్వాత కన్వర్షన్...


నిజామాబాద్, ఫిబ్రవరి 8, సాగునీటి వనరుల అభివృద్ధికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపడుతు వేలకోట్ల రూపాయలు సాగునీటి నిలువకు పంటలకు నీరు అందించేందుకు అనేక వయ ప్రయాసలు ఓర్చి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాయి.కానీ ప్రయోజనం లేకుండా పోతుంది. నిజామాబాద్ జిల్లాలోని చెరువుల ఉనికికే ప్రమాదం ఏర్పడింది. ఇరిగేషన్ రెవెన్యూ శాఖలు వాటి పరిరక్షణకై ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టకపోవడమే ఎందుకు కారణం. శిఖం భూములు కబ్జాకు గురవుతున్న అధి కారులు పట్టించు కో కుండ కబ్జా చేస్తున్న వారికి సహకరించడం వల్ల జిల్లా మండల కేంద్రాల్లో ఉన్న చెరువులు కాలువలు వాగులు, కనుమరు గైపోతున్నాయి.జిల్లాలో 1,225 వరకు చెరువులు ఉన్నాయి. ఈ చెరువులు వాగుల ద్వారా సుమారు రెండు లక్షల 25 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు ఈ చెరువు లపై ఆధారపడి ఉంది. నిజామాబాద్ శివారు డిచ్ పల్లి మండలం లోని ఘన్‌పూర్‌లో 102 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి చెరువులో దాదాపు 15 ఎకరాలకు పైగా భూమి కబ్జాకు గురైంది.ఈ పరిధిలోనే గల 44 వ జాతీయ రహదారి పక్కనే గల ఏదుల చెరువు 39 ఎకరాలు ఉండగా ఇందులో దాదాపు 40 శాతానికి పైగా కబ్జాకు గురైంది. గత ప్రభుత్వం లో ఉన్న అధికార పార్టీ లీడర్లే సంబంధిత అధికారులతో చేతులు కలిపి చెరువులను కబ్జా చేసి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లా మధ్యలో నుండీ కొనసాగుతున్న నేషనల్ హైవే 44 పరిధిలో ఉన్న జక్రాన్ పల్లి ఆర్మూర్ బాల్కొండ డిచ్పల్లి ఇందల్వాయి మండల కేంద్రాలు అభివృద్ధి లో దూసుకుపోతున్నాయి.స్థానికంగా ఉన్న భూముల పట్టాదారులు ఉండడంతో అత్యధిక ధరలు పలికే మండల కేంద్రాలలోని స్థలాలపై అధి కారుల కన్ను పడింది అక్కడ ఎకరాకు కోట్లపైనే రేటు పలుకుతోంది. ఇక్కడే రియా ల్టర్లకు అద్భుతమైన ఆలోచన తట్టింది అదే చెరువులను కబ్జా చేయడం బరంతీతో నింపడం నాలా కన్వర్షన్ చేయడం మున్సిపల్ పరిధిలో అయితే ముంతకల్ చేయడం వెనువెంటనే ప్లాట్లు చేసి అమ్మడం సొమ్ము చేసుకోవడం ఇక్కడి రాజకీయ నాయకులకు ఇది వెన్నతో పెట్టిన విద్య.చిన్న చితక ద్విచక్ర వాహనా లపై తిరిగే రియల్ ఎస్టేట్ వ్యాపారంతో అనుబంధం ఉన్న రాజకీయ నాయకులు నేడు ఖరీదైన కార్లలో విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారు. తిలాపాపం తలా పిడికెడు అన్న చందనంగా తమకు సహకరించిన వారికి సహకరించినంత స్థాయిలో వాటాలు వేసుకొని స్వపక్షం విప క్షం అని తేడా లేకుండా కలిసి పంచుకుం టున్నారు. ప్రజా ప్రతినిధుల అండదండ లతో కబ్జాలకు పాల్పడిన భూములు నాలా కన్వర్షన్ అయి మున్సిపాలిటీలో సైతం ముంతకిలై ఇంటి నెంబర్లు కేటాయించ బడ్డాయి. ఇలాంటి సంఘటనలు జిల్లా నలు మూలల నిత్యం జరుగుతూనే ఉన్నాయి. సంబంధిత అధికారులకు ఫిర్యాదులు అందినప్పటికీని అధికార ప్రజాప్రతినిధుల అండదండలతో ఈ తాతంగం అంతా కొన సాగుతుండడంతో చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనుకడుగు వేస్తున్నారుమరికొందరు అవినీతి అధికారులు తమ స్వామి భక్తిని చాటుకొని ఇచ్చింది పుచ్చు కొని దొంగ చాటుగా వారికి సహకరిస్తూ సూచనలు ఇస్తూ పక్కాగా పని చేసి పెడుతు న్నారు. జిల్లాలో ఉన్న మొత్తం చెరువులు ప్రస్తుతం మిగిలి ఉన్న చెరువులు1,225 ఉన్నాయి ఈ చెరువులలో దాదాపు ఒక 175 కు పైగా చెరువులు కబ్జాకు గురయ్యాయి ఇటీవల జరిపిన సర్వేలో ఇంచుమించుగా ఈ సంఖ్య స్పష్టమైంది జిల్లాలో చెరువుల కబ్జా పెరిగి నీటి సామర్థ్యం తగ్గితే ఈ ప్రభావం పంట సాగుపై కూడా పడుతుంది పంట సాగు తగ్గే అవకాశం ఉంది 1975 నుండి రికార్డుల తిరిగి సర్వే చేసి చెరువులను కాపాడాల్సిన అవసరం ఉంది.

# ముందుకు సాగని..భూ భారతి

హైదరాబాద్, ఫిబ్రవరి 8, భూ భారతి చట్టానికి రూల్స్ మరింత ఆలస్యం అవుతున్నాయి. నెలన్నర గడుస్తున్నా ఇంతవరకు ఆ దిశగా అధికారులు కసరత్తు చేయడం లేదని తెలుస్తున్నది. భూ భారతి చట్టం అసెంబ్లీలో ఆమోదం సందర్భంగా 45 రోజుల్లోగా రూల్స్‌ను తీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పకడ్బందీగా ఉంటాయని తెలిపింది. పోర్టల్?లో కూడా 35 మాడ్యుల్స్?ను ఆరుకు కుదిస్తామని.. ఎలాంటి గందరగోళం లేకుండా రైతులకు యర్ర్భ్రెండ్లీగా కొత్త పోర్టల్?ను అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు అదే ధరణి పోర్టల్ భూ భారతి రూల్స్?ను ఆలస్యం చేస్తున్నట్లు తెలుస్తున్నది.ఇప్పటికిప్పుడు కొత్త పోర్టల్?ను రెడీ చేసే అవకాశం లేకపోవడంతో ఉన్న ధరణి పోర్టల్?లోనే మార్పులు చేయాలని నిర్ణయించారు. దీంతో సాఫ్ట్వేర్?లో మార్పులు చేయడం ఇబ్బంది అవుతుందంటూ భూ భారతి రూల్స్?ను కూడా లేట్ చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. రూల్స్?ను తీసుకొస్తే వెంటనే అమల్లోకి తీసుకురావాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ధరణి పోర్టల్కు భూ భారతి రూల్కు సంబంధం ఉన్నందున రూల్స్ ఫ్రేమ్ చేశాక.. పోర్టల్లో మార్పులు చేయకపోతే ఉపయోగం ఉండదనే పేర్కొంటున్నారు.పోర్టల్కు సంబంధం లేకుండా కూడా కొన్ని మార్గదర్శకాలు అమలు చేయొచ్చని సమాచారం. అయితే అటు ధరణి సాఫ్ట్ వేర్లో మార్పులు చేస్తూ ఇటు భూభారతి చట్టానికి రూల్స్ తీసుకురావడంలో వేగంగా ముందుకు వెళ్లడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ధరణి పోర్టల్ యూజర్ ఫ్రెండ్లీగా వస్తే చాలా మంది రైతులకు తిప్పలు తప్పుతాయని అంటున్నారు. పైగా గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను తిరిగి తీసుకువచ్చే కసరత్తును ప్రభుత్వం ప్రారంభించి వదిలేసింది. రూల్స్లో గ్రామ అధికారులకు కూడా రికార్డుల నిర్వహణ వంటి బాధ్యతలు అప్పగించాల్సి ఉన్నది.రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్?ను ప్రైవేట్ఏజెన్సీ నుంచి పూర్తిగా ఎన్ఐసీ అధీనంలోకి గత డిసెంబర్ నెలఖారులో తీసుకువచ్చింది. అప్పటి నుంచి ఏదైనా సమస్యలు వస్తే పరిష్కరించడానికి.. ప్రైవేట్ కంపెనీ ఎన్ఐసీకి పూర్తిగా సహకరించడం లేదు. ఇప్పటికిప్పుడు కొత్త పోర్టల్ సొంతంగా తయారు చేద్దామంటే అదీ కుదరని పరిస్థితి నెలకొన్నది. ధరణి మాదిరి కొత్త పోర్టల్ తయారు చేయాలంటే కనీసం 7 నెలల టైం పడుతుందని అంటున్నారు. ధరణి పోర్టల్?లో భూ భారతి చట్టంలో పేర్కొన్న విధంగా మార్గదర్శకాలు తీసుకువచ్చి మార్పులు చేయాల్సి ఉన్నది. ఇప్పుడున్న చిన్న, చిన్న సమస్యలను పరిష్కరించడమే కష్టంగా ఉన్న టైంలో భూ భారతి రూల్స్ తెచ్చి.. ధరణి సాఫ్ట్వేర్?లో అందుకు అనుగుణంగా మార్పులు చేయడం ప్రభుత్వానికి తలకు మించిన భారంగా మారింది. ఆన్లైన్లో పహాణీ రికార్డుల నిర్వహణ వంటివన్నీ కొత్త చట్టం ప్రకారం చేయాల్సి ఉంది. అయితే ఇందుకు రూల్స్ ప్రధానం కానున్నాయి. 13బీ, 38ఈ, ఓఆర్సీ, లావణి పట్టా వంటి మార్గాలలో భూమి వచ్చినప్పుడు పాస్ పుస్తకాలు ఆర్డీఓ ద్వారా ఇచ్చే అవకాశాన్ని కొత్త చట్టం కల్పిస్తోంది. దీనికి రూల్స్ కావాలి.

# దీన జన బాంధవుడు బాబా ఆమ్టే

## -నేడు ఆయన వర్ధంతి



దీన జన బాంధవుడు బాబా ఆమ్టే అతని అసలు పేరు మురళీధర్ దేవదాస్ ఆమ్టే. ప్రముఖ సంఘసేవకుడిగా ప్రసిద్ధిగాంచిన బాబా ఆమ్టే ముఖ్యంగా కుష్టు రోగుల పాలిట దేవుడిగా మారినాడు. డిసెంబర్ 26, 1914లో మహారాష్ట్రలోని వార్ధా జిల్లా హింగన్‌ఘాట్‌లో ఒక ఉన్నత దేశస్థ బ్రాహ్మణ జాగిర్దార్ కుటుంబంలో జన్మించాడు. అతని అసలు పేరు మురళీధర్ దేవదాస్ ఆమ్టే కాగా చిన్నతనంలోనే అతన్ని బాబా అని పిలిచేవారు. బాబా అనేది ఎవరో ప్రధానం చేసిన బిరుదు కాదు అది తల్లిదండ్రులు పెట్టిన ముద్దుపేరు. న్యాయశాస్త్రంలో శిక్షణ పొందిన తరువాత వార్ధాలో న్యాయ అభ్యాసం ప్రారంభించాడు. అదే సమయంలో భారత జాతీయోద్యమ పోరాటం జరుగుతుండేది. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో అరెస్ట్ కాబడిన జాతీయ నేతల తరఫున కోర్టులలో వాదించేవాడు. క్రమక్రమంగా మహాత్మా గాంధీ వైపు ఆకర్షితుడైనాడు. గాంధీజీతో పాటు కొంత కాలం సేవాగ్రం ఆశ్రమంలో గడిపినాడు. ఆ తరువాత జీవితాంతం వరకు గాంధీజీ సిద్ధాంతాలకే కట్టుబడినాడు. వేషధారణలో కూడా గాంధీజీ వలె ఖద్దరు దుస్తులనే వాడేవాడు. గాంధీజీ వలె జీవితాంతం అణగారిన వర్గాల కృషికై పాటుపడ్డాడు. సమాజంలోని రుగ్మతలు, పేదల దీన స్థితికి చలించే ఆయన తన జీవితాన్ని కుష్టు రోగుల సేవలకు, వారి పునరావాసానికి కృషి చేశారు. పర్యావర్ణ పరిరక్షణకూ, అడవులు పెంపకానికి ఆయన కృషి చేశారు. కుష్టురోగుల సేవలకై చంద్రాపూర్ జిల్లాలో ఆనంద్‌వన్ ఆశ్రమాన్ని స్థాపించి అతను కూడా వారితోపాటే అక్కడే జీవితాన్ని గడిపి 2008, ఫిబ్రవరి 9న తన ఆశ్రమంలోనే మృతి చెందిన మహనీయుడు. ఉన్నత కుటుంబంలో జన్మించి భోగభాగ్యాలను వదిలి అణగారిన వర్గాల మేలు కొరకై జీవితాంతం కృషిసల్పిన అతని కృషి మరవలేనిది. బాబా ఆమ్టే సేవలకు గుర్తింపుగా అనేక అంతర్జాతీయ, జాతీయ అవార్డులు వచ్చాయి. రామన్ మెగసేసే అవార్డు, జాతీయ పద్మ అవార్డులు ఆయనను వరించాయి.

# చైనా ఛాంగే మిషన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8, చంద్రునిపై అన్వేషణకు సంబంధించి చైనా మరింత ముందుకు దూసుకెళుతోంది. ముఖ్యంగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై నీటి నిల్వల కోసం స్మార్ట్ రోబోటిక్ 'ఫ్లయర్ డిటెక్టర్'ను పంపేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఈ విషయాన్ని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ తన కథనంలో వెల్లడించింది. భవిష్యత్తులో చంద్రునిపై శాస్త్రీయ పరిశోధనలు, మానవ స్థావరాల ఏర్పాటు కోసం చైనా ఇప్పటికే అనేక మిషన్లను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోంది. చైనా 2026లో చేపట్టనున్న ఛాంగే-7 మిషన్‌లో భాగంగా ఈ ఫ్లయింగ్ రోబో డిటెక్టర్‌ను చంద్రునిపైకి పంపనుంది. దీనితో పాటు ఒక ఆర్బిటర్, ల్యాండర్, రోవర్ కూడా ఈ మిషన్‌లో ఉండనున్నాయి. చంద్రుడి దక్షిణ ధ్రువంపై గడ్డకట్టిన మంచు (ఫ్రోజెన్ వాటర్) ఉన్న ప్రాంతాలను కనుగొనడం, ఆ నీటి ప్రయాణ మార్గాలను విశ్లేషించడం ఈ మిషన్ ప్రధాన లక్ష్యం. ఈ మిషన్ ద్వారా చంద్రునిపై నీరు ఉన్న ప్రదేశాలను ఖచ్చితంగా గుర్తిస్తే, భూమి నుంచి నీటిని అక్కడికి తరలించాల్సిన అవసరం తగ్గిపోతుంది. దీని వల్ల వ్యయ భారం గణనీయంగా తగ్గుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అంతేకాదు, భవిష్యత్తులో చంద్రునిపై మానవ నివాసాల ఏర్పాటుకు ఇది కీలక ముందడుగు కానుంది. అంతర్జాతీయంగా చంద్ర, అంగారక అన్వేషణల్లో చైనా అత్యంత శక్తివంతమైన పోటీదారుగా ఎదుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఈ రోబో అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రూపొందించబడింది. ఇది గాల్లోకి ఎగిరిన తర్వాత డజన్ల కొద్దీ మైళ్లు ప్రయాణించగలదు. ఎగువ-దిగువ ప్రాంతాల్లో కూడా ఇది సులువుగా ల్యాండ్ అవ్వగలదు. ఎగుడుదిగుడు ప్రాంతాలపై సాఫీగా ప్రయాణించేందుకు ప్రత్యేకమైన కాళ్లు అమర్చారు. నాలుగు ఇంధన ట్యాంకులు, చిన్న థ్రస్టర్లు అమర్చారు. దీని టేకాఫ్, ల్యాండింగ్ అత్యంత సులభతరం చేశారు. మైనస్ 100 డిగ్రీల ఉష్ణోగ్రతలను తట్టుకునేలా రూపొందించారు. ఈ రోబో ఎలా పనిచేస్తుందో వివరిస్తూ ప్రాజెక్ట్ డిప్యూటీ చీఫ్ డిజైనర్ టాంగ్ యుహువా మాట్లాడుతూ, "మనిషి ఎత్తైన ప్రదేశం నుంచి దూకినప్పుడు కాళ్లను కొంచెం మడతపెట్టుకుంటాడే, ఇదీ అలాగే కదలుతుంది. కఠినమైన భౌగోళిక ప్రాంతాల్లో కూడా ఇది స్వేచ్ఛగా తిరగగలదు" అని తెలిపారు.

భవిష్యత్తులో చంద్రునిపై శాస్త్రీయ పరిశోధనలతో పాటు మానవ స్థావరాల ఏర్పాటు చేయాలని చైనా భావిస్తోంది. ఇందుకోసం మూల??త సేవలు, నీటి వనరులు, నివాస ఏర్పాటుకు అవసరమైన క్షేత్రస్థాయి పరిశోధనలు ఇప్పటికే చేపట్టింది. 2026లో ఛాంగే-7 మిషన్ విజయవంతమైతే, చంద్రునిపై స్థిరమైన మానవ నివాసాలకు మార్గం సుగమమవుతుంది. చంద్రునిపై నీటి వనరుల గురించి ఖచ్చితమైన సమాచారం లభిస్తే, భవిష్యత్తులో అంగారక అన్వేషణను కూడా మరింత వేగంగా కొనసాగించవచ్చు. అందుకే, చంద్రునిపై స్థిరమైన స్థావరం ఏర్పాటు చేయడం ద్వారా అంగారక యాత్రల వ్యయాన్ని తగ్గించుకోవాలని చైనా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రాజెక్ట్ చీఫ్ డిజైనర్ వూ వెరెన్ మాట్లాడుతూ, "ఛాంగే-7 మిషన్ భారీ సవాళ్లను ఎదుర్కొంటోంది. దీన్ని మైనస్ 100 డిగ్రీల ఉష్ణోగ్రతలను తట్టుకునేలా రూపొందించాం. ఇది భవిష్యత్తు చంద్ర అన్వేషణకు అత్యంత ముఖ్యమైన మిషన్" అని వ్యాఖ్యానించారు. చైనా ఇప్పటికే తన సొంత తియాన్‌గాంగ్ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించింది. అంతేకాకుండా, అక్కడ వ్యోమగాములను పంపించి ప్రయోగాలను కూడా విజయవంతంగా నిర్వహించింది. ఇప్పుడు చంద్రుడిపై మరింత విస్తృతంగా పరిశోధనలు చేయాలని చూస్తోంది.

# రోజుకు 300 మందికి కుక్కకాటు...

హైదరాబాద్, ఫిబ్రవరి 8, గ్రేటర్ హైద్రాబాద్‌లోనే కాదు.. తెలంగాణ అంతటా గ్రామ సింహాలు గర్జిస్తున్నాయి. వీధికుక్కల దాడుల్లో, గత మూడేళ్లలో తెలంగాణలో 36 మంది మృత్యువాత పడ్డారు. ఇక 3 లక్షలమందికి పైగా కుక్క కాటుకు ఆస్పత్రుల పాలయ్యారు. ఒక్క హైదరాబాద్ మహానగరంలోనే లక్ష మందికి పైగా కుక్కకాటు బాధితులు హాస్పిటల్స్‌కి క్యూ కట్టారు. తెలంగాణ హైకోర్టు సుమోటోగా ఈ కేసు తీసుకోవడంతో ఈ లెక్కలన్నీ అధికారికంగా బయటపడ్డాయి. హైదరాబాద్‌లో ఇంత ప్రమాదకర స్థాయిలో వీధి కుక్కల దాడులు పెరిగిపోవడానికి కారణం ఏంటి? ఇంతకీ అధికారులు ఏం చేస్తున్నారు. ఇక గత మూడేళ్లలో హైదరాబాద్‌లో వీధికుక్కల దాడులు ఏ మేరకు పెరిగాయో చూడండి. తెలంగాణలో కుక్కల బెడద ఆందోళనకర స్థాయికి చేరుకుందని గణాంకాలు చూపిస్తున్నాయి.. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 300 కి పైగా కుక్క కాటు సంఘటనలు నమోదవుతున్నాయని.. వీటిలో గ్రేటర్ హైదరాబాద్‌లోనే 100 కేసులు ఉన్నట్లు నివేదికలు తెలిపాయి..

హైదరాబాద్‌ని వణికిస్తున్న వీధికుక్కల దాడులు

హైదరాబాద్‌లో 2022లో 31,141 కుక్క కాటు కేసులు నమోదు

2023లో 36,849 కేసులు నమోదు

2024లో 42,067కి పెరిగిన సంఖ్య

మొత్తం 1,10,057 కుక్కకాటు కేసులు నమోదు

మూడేళ్లలో 35 శాతం పెరిగిన వీధికుక్కల దాడులు


తెలంగాణలో నమోదైన కేసులు 3,33,935

వీధికుక్కల దాడుల్లో 2022లో 8మంది, 2023లో 15మంది, 2024లో 13మంది ప్రాణాలు కోల్పోయారు

గత ఏడాది మేడ్చల్-మల్కాజిగిరిలో అత్యధికంగా 14,686 కేసులు నమోదు

ఈ మొత్తం వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ హైకోర్టు.. సుమోటోగా కేసును స్వీకరించింది. హైకోర్టు ఆదేశాలతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్? వీధి కుక్కల నియంత్రణకు, వాటి సంతతి పెరగకుండా కుటుంబ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై నివేదికను తయారుచేసి హైకోర్టుకు నివేదించింది. ఆ నివేదికలో వీధి కుక్కలను నియంత్రించడానికి హైదరాబాద్‌లో 5 డాగ్ షెల్టర్స్‌ని ఏర్పాటు చేశామని పేర్కొంది. ఆ షెల్టర్లలో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి, కొద్ది రోజుల తర్వాత వాటి టెరిటరీలో వదిలేస్తారు. రేబిస్ రాకుండా వాటికి వ్యాక్సిన్లు వేస్తామని ఆ నివేదికలో తెలిపింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఆరు జోన్లలో వెటర్నరీ అధికారులు? వీధి కుక్కల దాడులను నియంత్రించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు. వీధి కుక్కల దాడులు రోజురోజుకు పెరిగిపోతుండడంతో? నగరంలో ప్రజలు వణికిపోతున్నారు. వీధికుక్కలు ఎండాకాలంలో ఎక్కువగా దాడులు చేస్తాయని, తమ దగ్గరకు రోజుకు 300మంది కుక్క కాటు బాధితులు వస్తారని నారాయణ గూడ ఐపీఎం సెంటర్ డైరెక్టర్ శివలీల చెబుతున్నారు. ఇక నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో పిచ్చి కుక్కల దాడిలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఆర్మూర్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు

# కాంగ్రెస్ లో కులగణన చిచ్చు



హైదరాబాద్, ఫిబ్రవరి 8 తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కులగణన ఆ పార్టీలో చిచ్చు పెట్టింది. దీనిపై ప్రతిపక్షాల కంటే ముందుగానే కాంగ్రెస్ నేతలే ఫైర్ అవుతున్నారు. బీసీల జనాభా తగ్గించేసి అగ్రకులాలకు పెద్ద పీట వేశారని ఆరోపిస్తున్నారు. అలా ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గళం వినిపించిన మొదటి వ్యక్తి కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. ఆ కులగణన సర్వేను జానారెడ్డి లెక్కలతో ఆయన పోల్చి తగులబెట్టారు. దీంతో కాంగ్రెస్‌లో ఒక్కసారిగా రాజకీయం కాక రేపింది. దేశంలో బీసీ కులగణనపై కాంగ్రెస్ పార్టీ ఓ స్టాండ్ తీసుకొని పోరాటం చేస్తోంది. బీసీలకు రాజ్యాంగబద్ధమైన పదవుల్లో పెద్ద పీట వేసేలా వారి జనాభాపై గణన చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తోంది. ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సర్వేలు చేస్తూ కేంద్రంపై ఒత్తిడి పెంచుతోంది. ఈ క్రమంలో కేంద్రంపై ఒత్తిడి పెంచడం పక్కన పెడితే సొంత పార్టీలో కుంట్లకు కారణమవుతోంది. కాంగ్రెస్ అధినాయకత్వం ఆలోచనకు అనుగుణంగా తెలంగాణలో ప్రభుత్వ నడుచుకుంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు, ఎన్నికల సందర్భంలో, ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీసీ కులగణనపై ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. ప్రత్యేకంగా బీసీ డిక్లరేషన్ చేశారు. ప్రచారంలో కూడా ఇదే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత బీసీ గణనపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మొత్తానికి యాభై రోజుల్లోనే సర్వే పూర్తి చేసి బీసీ గణన పూర్తి చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా సర్వే ఫలితాల చాలా మందికి ఆగ్రహం తెప్పించాయి. గతంలో ప్రభుత్వం వద్ద ఉన్న లెక్కలకు ఇప్పుడు ప్రభుత్వం విడుదల చేసిన లెక్కలకు చాలా తేడాలు ఉన్నాయని ఫైర్ అవుతున్నారు. ఇదంతా ప్రతిపక్షాలు చేస్తే ఎలాంటి అధికార పార్టీ ఏదో ప్రతి విమర్శలతో సమాధానం చెప్పుకోగలుగుతుంది. కానీ సొంత పార్టీలో సర్వే వివాదం ఇప్పుడు కాంగ్రెస్‌లో కాకపుట్టిస్తోంది. సొంత పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఈ సర్వేను పూర్తిగా తప్పుపట్టారు. సర్వే బయటకు వచ్చిన రోజే వాటిని మంటల్లో కాల్చి బూడిద చేశారు. అంతేకాకుండా సొంత పార్టీలోని ఓ వర్గం నేతలపై మండిపడ్డారు. వాళ్ల ప్రభావంతోనే తప్పుడు లెక్కలతో సర్వే అంటూ ప్రజల ముందు ఉంచారని విమర్శలు చేశారు. ఓ సామాజిక వర్గంపై చేసిన కామెంట్స్‌తోపాటు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీసుకున్న స్టాండ్‌పై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం తీన్మార్ మల్లన్నపై గుర్రుగా ఉంది. అన్నింటికీ సమాధానం చెప్పాలని ఆయనకు కాంగ్రెస్ పార్టీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఇప్పుడు ఈ షోకాజ్ నోటీసుపై కూడా మల్లన్న మండిపడుతున్నారు. బీసీల కోసం మాట్లాడితే నోటీసులు ఇస్తారా అంటూ ఫైర్ అవుతున్నారు. ఈ కులగణనను తప్పుదారి పట్టించిన వారికే నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది బీసీల జనాభాను గల్లంతు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని బీసీల నుంచి దూరం చేయాలని కొందరు చూస్తున్నారని మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధినాయకత్వం స్టాండ్ క్లియర్‌గానే ఉందని కానీ రాష్ట్ర ప్రభుత్వం తీరే అభ్యంతరంకరంగా ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. అందుకే బీసీలకు షోకాజ్ నోటీసులు ఇచ్చేలా చేస్తున్నారని మండిపడ్డారు. తాను నమ్మే బీసీలు ఈ నోటీసులు సమాధానం ఇవ్వమంటే పన్నెండో తేదీలోపు ఆన్సర్ చేస్తానని అన్నారు. తీన్మార్ మల్లన్న ప్రభుత్వంపై తిరుగుబాటు జెండా ఎగరేస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. తాను గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై పోరాడినప్పుడు ఇప్పుడు మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు ఎక్కడ పడుకున్నారనే మాటలు అందులో భాగమేనంటున్నారు. తనపై విమర్శలు చేసే వారంతా రాజీనామా చేస్తే తానూ రాజీనామా చేస్తానని ఎవరిబలం ఎంతో తెలుస్తుందని సవాల్ చేశారు. కాంగ్రెస్ నాయకత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు మల్లన్న రెడీ అవుతున్నారని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు.

# పిల్లి.. తెచ్చిన లొల్లి

నల్గోండ ఫిబ్రవరి 8, నల్లగొండ జిల్లా కేంద్రంలో ఒక పిల్లి కేసు పోలీసులకు తలనొప్పులు తెస్తోంది. స్థానికంగా వుంటున్న పుష్పలత తన కూతురి కోసం మూడేళ్ల కిందట చిన్న పిల్లి కూనను కొని తెచ్చి పెంచుకుంది. కొద్ది రోజుల కిందట ఆ పిల్లి ఇంటి నుంచి తప్పిపోయింది. కూతురు కి ఎంతో ఇష్టమైన పిల్లి కోసం ఆ కుటుంబం చుట్టుపక్కల వెతకని చోటే లేదు. ఈ క్రమంలో.. తెలిసినవాళ్లు పిల్లి పలానా వీధిలో కనిపించింది అని సమాచారం ఇచ్చారు. అయినప్పటికీ ఆ పిల్లి కోసం వెతికిన శ్రమ అంతా వృధా అయిపోయింది. హఠాత్తుగా వారం కిందట ఇంటి గేటు ముందు ఆ పిల్లి ప్రత్యక్షం అయింది. ఆ పిల్లి దిన పరిస్థితి చూసి శుభ్రంగా పిల్లికి స్నానం చేయించి. ముస్తాబు చేశారట. ఆ పిల్లి మెడలో ఉన్న ట్యాగ్ కు ఫోన్ నెంబర్ చూసి అవాక్కయ్యారు. "మా పిల్లి మెడలో ట్యాగ్ కట్టి ఫోన్ నెంబర్ రాశారు. . ఆ ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి.. ఇంతకీ ఎవరు మీరు..? మా పిల్లి మీ దగ్గర ఎందుకు ఉంది..?"అంటూ ప్రశ్నించారు. అవతలి వ్యక్తులు.. "మీ పిల్లి తెల్లరంగు ఉన్నది కదా.. మాది బ్రౌన్ కలర్ పిల్లి కదా..!" అని సమాధానం ఇచ్చారు.

# అరవింద్ కు కవిత షాక్....

హైదరాబాద్, ఫిబ్రవరి 8, నిజామాబద్ ఎంపీ... తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కూతురు కవితను 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఓడించి సంచలన సృష్టించారు ధర్మపురి అరవింద్. రాజకీయాల్లోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే బీజేపీ తరఫున ఎంపీ టికెట్ తెచ్చుకున్నారు. వంద రోజుల్లో పసుపు బోర్డు తెస్తారని రైతులకు బాండ్ రాసి ఇచ్చి ఎన్నికల బరిలో దిగారు. దీంతో రైతులంతా అరవింద్‌కు మద్దతుగా నిలిచి గెలిపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీపీసీ అధ్యక్షుడిగా పనిచేస డి.శ్రీనివాస్ తనయుడు ధర్మపురి అరవింద్ . 2018 రాజీకీయాల్లో అడుగు పెట్టారు. బీజేపీ ద్వారా రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ తరఫున నిజామాబాద్ ఎంపిగా బరిలో దిగారు. అక్కడ సిట్టింగ్ ఎంపీగా ఉన్న అప్పటి సీఎం కేసీఆర్ తనయ, కల్వకుంట్ల కవితను ఢీకొట్టారు. కవితను ఓడించేందుకు తనను గెలిపిస్తే వంద రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని హామీ ఇచ్చారు. ఈమేరకు రైతులకు బాండ్ పేపర్ కూడా రాసి ఇచ్చారు. దీంతో పసుపు రైతుల మద్దతుతోపాటు మోదీ మేనియాతో ఆ ఎన్నికల్లో అర్వింద్ ఘన విజయం సాధించారు. అప్పటి నుంచి ఎంపీ అరవింద్.. కల్వకుంట్ల కవితపై విమర్శలు చేయడం ప్రారంభించారు. మరోవైపు కవిత కూడా పసుపు బోర్డుపై అరవింద్‌ను నిలదీయడంతో ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొందిఇదిలా ఉంటే.. అరవింద్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు. ఆయన గెలుపులో సోషల్ మీడియా పాత్ర కూడా ఉంది. సోషల్ మీడియా వేదికగానే అప?పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, తనపై పోటీచేసి ఓడిపోయిన కవిత, అప్పటి మంత్రి కేటీఆర్‌పైనా విమర్శలు చేసేవారు. ఇప్పటికీ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారు. ఎక్స్, ఫేస్‌బుక్‌లో తరచూ మోదీ, కేంద్ర ప్రభుత్వ పథకాలు, నిజామాబాద్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటుంటారు. ఈ క్రమంలోనే అర్వింద్ ఆర్మీ పేరుతోనూ సోషల్ మీడియా ఖాతా ఎక్స్‌లో ఉంది. ఇటీవల అర్వింద్ ఆర్మీ ఖాతాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మీద అసభ్యకరమైన మార్ఫెడ్ ఫొటోలు, వీడియోలు పోస్టు చేస్తున్నారు. దీనిని గుర్తించిన ట్విటర్.. ఈ ఖాతాను నిలపివేసింది. ఈమేరు అధికారికంగా ట్వీట్ చేసిషాక్ ఇచ్చింది. అరవింద్ టీం నడిపించే అకౌంట్‌ను సస్పెండ్ చేసినట్లు పేర్కొంది. మహిళలను అవమానించేలా అసభ్యకరమైన ఫొటో, వీడియోలు పోస్ట్ చేసినందుకు ఖాతా నిలిపివేస్తున్నట్లు ఎక్స్ అధికారికంగా ప్రకటించింది.

# తులం బంగారం అడుగుతున్నారు

## ఎమ్మెల్యే దానం నాగేందర్

హైదరాబాద్, కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు పంపిణి చేస్తుంటే ప్రజలు తులం బంగారం అడుగుతున్నారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికలు హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా. తులం బంగారం విషయం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోతా, తులం బంగారం వచ్చేలా చేస్తా. నేను ఎప్పుడు ప్రజల పక్షానే ఉంటా. హైడ్రా ప్రజలను ఇబ్బంది పెడితే నేను ప్రజల వైపు ఉన్నాను. 50, 80 గజల్లో పేదలు ఇళ్ళు కట్టుకుంటే వారి ఇబ్బంది పెట్టవద్దని తహసీల్దార్లను కోరుతున్నానని అన్నారు..

# కరెంట్ కోతలు షురూ...

హైదరాబాద్, ఫిబ్రవరి 8, తెలంగాణ లో విద్యుత్తు కోతలు మళ్లీ మొదలయ్యాయి. ఇవి అనధికారిక కోతలని అంటున్నారు. గతంలో ఎన్నడూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగేది కాదు. కానీ ప్రతి రోజూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. హైదరాబాద్ నగరంలో విద్యుత్తు వినియోగం ఎక్కువ కావడంతో ఇక్కడ మాత్రమే అమలు చేస్తున్నారని అనుకోవడం భ్రమే. ఎందుకంటే రాష్ట్ర వ్యాప్తంగా అనధికార కోతలు అమలవుతున్నాయి. విద్యుత్తు సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజల్లో అసహనం బయలుదేరింది. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే విద్యుత్తు సరఫరా విషయంలో బాగుందన్న అభిప్రాయం బలపడే అవకాశాలు క్రమంగా మెరుగవుతున్నట్లు కనిపిస్తుంది. స్థానికసంస్థల ఎన్నికల్లో ఈ విద్యుత్తు కోతల ప్రభావం చూపే అవకాశముంది. మెయిన్ టెయిన్స్ పేరిట ఒక్కో ఏరియాలో మూడు నుంచి నాలుగు గంటల పవర్ కట్ లను విద్యుత్తు శాఖ అధికారికంగా అమలు చేస్తుంది. అదేమంటే చెట్లు నరికివేత, ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతుల పేరు చెప్పి ఒకే ప్రాంతంలో ఒకే నెలలో రెండు మూడు సార్లు విద్యుత్తు కోతలను అమలు చేస్తుండటంతో ఇది మెయిన్ టెయిన్స్ కాదని, కోతల్లో భాగమేనని ప్రజలు ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్తు సరఫరాలో కొంత అంతరాయం ఏర్పడుతుందన్న మాట వాస్తవం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సార్లు విద్యుత్ శాఖ అధికారులను హెచ్చరించినా ప్రయోజనం లేకపోయింది. ఇక రానున్న కాలంలో మరింతగా అనధికార కోతల వేళలు పెరుగుతాయంటున్నారు. అయితే పాలకులు నిరంతరాయం విద్యుత్తు సరఫరా చేస్తున్నామన్న ప్రకటనలు ఆచరణలో కనిపించడం లేదు. గరిష్ట ఉష్ణోగ్రతలు నిన్న ఒక్కరోజులోనే 15, 752 మెగావాట్ల విద్యుతు డిమాండ్ తెలంగాణలో ఏర్పడటంతో అధికారులు కిందా మీదా పడ్డారు. ఫిబ్రవరి నెలలోనే ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో గరిష్ట స్థాయిలో అంటే 36 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ వేసవిని తలపిస్తోంది. జనవరి చివరిలోనే మార్చి, ఏప్రిల్ నెలల్లో మాదిరిగా అధిక డిమాండ్ నమోదైంది. ఇప్పుడు ఫిబ్రవరిలో ఉష్ణోగ్రతలు పెరగడం, యాసంగి పంటల సాగు పుంజుకోవడంతో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నది. గతేడాది మార్చిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లు దాటగా.. ఈసారి జనవరి 31 నాటికే 15,205 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. నిరుడు జనవరిలో విద్యుత్ పీక్ డిమాండ్ 13,810 మెగావాట్లు కాగా, ఈ ఏడాది జనవరిలో అంతకంటే 10% ఎక్కువైంది. ఇప్పటివరకు సదరన్ డిస్కం పరిధిలో అత్యధికంగా పీక్ డిమాండ్ 8,679 మెగావాట్లు కాగా.. ఈసారి 9,589 మెగావాట్లకు చేరింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పీక్ డిమాండ్ 3,018 మెగావాట్లు కాగా.. ఈయేడు 3,334 మెగావాట్లుగా నమోదైంది. ఇక వేసవి వచ్చేసరికి ఈసారి రాష్ట్ర వ్యాప్తంగా పీక్ డిమాండ్ 17 వేల మెగావాట్లకు చేరవచ్చని విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేశారు. సదరన్ డిస్కంలో 10 వేల మెగావాట్లు, గ్రేటర్ పరిధిలో 5 వేల మెగావాట్లకు డిమాండ్ చేరే అవకాశాలు కన్పిస్తున్నాయి. కరెంట్ డిమాండ్ ఎంత పెరిగినా సరఫరా చేసేందుకు విద్యుత్ సంస్థలు సిద్ధంగా ఉండాలని సర్కారు ఆదేశించింది. ప్రస్తుతం రాష్ట్రంలో రోజువారీగా 270 మిలియన్ యూనిట్ల (ఎంయూ)కు పైగా విద్యుత్ వినియోగం జరుగుతోంది. గురువారం 273 ఎంయూలు, శుక్రవారం 277 ఎంయూలు, శనివారం 276 ఎంయూలు.. ఇలా రోజూ కరెంటు వాడకం పెరుగుతున్నది. ఇందులో 90 ఎంయూలకుపైగా జెకో ఉత్పత్తి చేస్తుండగా, సింగరేణి 26 ఎంయూలు, సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ల నుంచి 129 ఎంయూలు, నేషనల్ పవర్ ఎక్ఛేంజీ నుంచి 42 ఎంయూలు.. ఇలా రోజువారిగా 287 ఎంయూల వరకు సేకరిస్తున్నారు. ఈ కరెంటుతో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఈ నెలలో యావరేజ్ గా రోజూ 300 ఎంయూలకు పైగా విద్యుత్ వినియోగం జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మార్చి నాటికి అది 320 నుంచి 330 ఎంయూలకు చేరవచ్చని చెప్తున్నారు. ఈయేడు యాసంగి సాగు జోరందుకుంది. వానాకాలంలో లేటుగా వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు నిండుకుండల్లా ఉన్నాయి. భూగర్భ జలాలతో బోర్లు రీచార్జ్ అయి నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం వరికి రూ.500 బోనస్ ఇస్తుండటంతో రైతులు అత్యధికంగా వరి సాగుకు మొగ్గు చూపుతున్నారు. నీళ్లు తక్కువగా ఉన్నవాళ్లు మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఇప్పటికే యాసంగి సీజన్లో పంటల సాగు 60 లక్షల ఎకరాలకు చేరువకాగా, అది 70 లక్షల ఎకరాలు దాటే అవకాశం ఉంది. జిల్లాలకు నోడల్ ఆఫీసర్లుమార్చి, ఏప్రిల్ నాటికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ రికార్డ్ స్థాయిలో 17 వేల మెగావాట్లు దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వేసవిలో ఏర్పడే డిమాండ్ కు తగ్గట్టుగా విద్యుత్ వ్యవస్థను ఆధునీకరిస్తున్నారు.

# జగన్ 2.0 ఎలా ఉండబోతోంది....



విజయవాడ, ఫిబ్రవరి 8, వైఎస్ జగన్ జనవరి 11న లండన్ వెళ్లి ఫారిన్‌లో లాంగ్ బ్రేక్ తీసుకున్న తర్వాత యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇండియా వస్తూనే డైరెక్ట్ హైదరాబాద్ లేదంటే విజయవాడ కాదు.. బెంగళూరులో ల్యాండ్ అయ్యారు. యలహంక ప్యాలెస్ వెళ్లారు. తాజాగా అమరావతి వచ్చారు. సో ఇప్పుడు మ్యాటర్ జగన్ లండన్ టూర్ కాదు. తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ లో విజయవాడ నగరపాలక సంస్థ వైసీపీ కార్పొరేటర్లతో పాటు ముఖ్య నేతలతో భేటీ నిర్వహించడం, అందులో చెప్పిన మాటల చుట్టూ ఇప్పుడు రాజకీయం గరంగరంగా మారింది. ఈసారి వచ్చే జగన్ 2.0 వేరుగా ఉంటుందన్నారు. కార్యకర్తల కోసం జగన్ ఏం చేస్తాడో చూపిస్తానన్నారు. గతంలో పార్టీ శ్రేణులకు ఎక్కువ ఇంపార్టెన్స్ ఇవ్వ లేకపోయానన్నారు. జగన్ 1.0లో కార్యకర్తలకు గొప్పగా చేయలేకపోయా. మొదటే ప్రజలే గుర్తొచ్చారు.. వారికోసమే తాపత్రయపడ్డానన్నారు. ఇప్పుడు కార్యకర్తల్ని చంద్రబాబు సర్కార్ పెడుతున్న ఇబ్బందులు చూస్తున్నానని, వారికి అండగా ఉంటానన్నారు. ఇప్పుడు వస్తున్న క్వశ్చన్ ఏంటంటే ఇన్నాళ్లూ కార్యకర్తల్ని ఎందుకు పట్టించుకోలేదు? విపక్షంలో ఉన్నప్పుడే గుర్తొచ్చారా అన్న పాయింట్స్ తెరపైకి వస్తున్నాయి. అంతే కాదు.. మాజీ సీఎం జగన్ మళ్లీ కలల్లో తేలిపోతున్నారా అన్నది కూడా చర్చనీయాంశమైంది. మనిషి మారలేదా అన్నది పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ జరుగుతోంది. ఎందుకంటే ఏపీని వైసీపీ 30 ఏళ్ల పాటు పాలిస్తుందని, కథ మార్చేస్తామని అంటున్నారు. ఇప్పుడు జగన్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చిన క్లియర్ కట్ సందేశం ఏంటంటే.. కేసులకు భయపడొద్దు, జైల్లో పెట్టినా తగ్గొద్దు.. రెట్టించిన ఉత్సాహంతో పార్టీకోసం పని చేయాలంటున్నారు. నిజానికి ఇదే కార్యకర్తల కోసం తన తొలి టర్మ్ పాలనలో ఏమీ చేయలేదని జగన్ ఒప్పుకున్నా.. మనస్ఫూర్తిగా చెప్పలేని విషయాలు చాలానే ఉన్నాయన్న టాక్ వినిపిస్తోంది. నిజానికి పవర్ లో ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ లోకి ఎవరినీ పెద్దగా అనుమతించలేకపోయారు. నిజానికి ఏ లీడరైనా గెలవాలంటే ముఖ్య కారణం గ్రౌండ్ లెవెల్‌లో పని చేసే కార్యకర్తలే. కానీ వైసీపీలో మాత్రం గత ఐదేళ్లు పూర్తిగా రివర్స్. రావాలి జగన్.. మమ్మల్ని కలవాలి జగన్ అంటూ ఒక దశలో కార్యకర్తలు తాడేపల్లి ప్యాలెస్ ముందు నినాదాలు కూడా చేశారు. వైసీపీ ఓడిన తర్వాత కూడా వెళ్లి కలుద్దామన్న వారికి చుక్కెదురు తప్పలేదు. ఇంకా చెప్పాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. తాడేపల్లి ప్యాలెస్ ముందున్న రోడ్లలో ఆంక్షలు తొలగిపోయి సామాన్య జనం రాకపోకలకు వీలు కల్పించారు. గతంలో ఫొటోలు, గుర్తింపు కార్డులు చూపించిన తర్వాతే జనాన్ని రోడ్డుపైకి పోలీసులు అనుమతించే వారు. అదీ పరిస్థితి. నిజానికి జగన్ అసెంబ్లీకి వెళ్లడం లేదు. అక్కడ ప్రజా సమస్యలను ప్రస్తావించడం లేదు. కావాల్సినంత నెంబర్ లేకపోయినా ప్రతిపక్ష హోదా కావాలంటున్నారు. ప్రస్తుతం 11 సీట్లే వైసీపీకి ఉన్నాయి. ఇలాగే చేస్తే ఆ 11 మందిలో కూడా ఉండేదెవరో.. ఊడేదెవరో అన్న డౌట్లు పెరుగుతున్నాయి. ఎందుకంటే సభలో విపక్షం ఉండాలి. అప్పుడే ప్రజా సమస్యలపై చర్చ జరుగుతుంది. కానీ తాను మీడియా ముందే అధికార పక్షాన్ని నిలదీస్తానని జగన్ పట్టుబట్టుక్కూర్చున్నారు. లేటెస్ట్ గా సభలో సీఎం మాట్లాడినంత టైం ఇస్తారా అని క్వశ్చన్ చేస్తున్నారు జగన్. సభలో ఎదురెదురుగా కూర్చుని ఫైటింగ్ చేసుకోవాల్సిన పని లేదని కొత్త ఫార్ములా వినిపిస్తున్నారు. జగన్ 2.0 అంటే ఉన్న 11 సీట్లు కూడా ఖతమే అని టీడీపీ నేతలు కౌంటర్లు వేస్తున్నారుప్రతిపక్షంలో ఉంటే కేసులు మీద పడుతాయి.. అధికారంలోకి వస్తే పోతాయి ఇదే ఫార్ములాతో మాజీ సీఎం జగన్ ఉంటున్నారు. వైనాట్ 175 అన్నారు. తీరా 11కు పరిమితం అయ్యారు. దారి కనిపించడం లేదు. అందుకే కార్యకర్తల రాగం అందుకున్నారా అన్న డౌట్లు పెరుగుతున్నాయి. మరోవైపు జగన్ ప్రతిపక్షంలోకి షిఫ్ట్ అయ్యాక.. మాటి మాటికి బెంగళూర్ టూర్ పెట్టుకుంటున్నారు. అక్కడ ఏం చేస్తున్నారో తెలియదు. ఎవరెవరితో భేటీలు జరుపుతున్నారో తెలియదు. అంతా సీక్రెట్. ఒకప్పుడు చంద్రబాబు, పవన్ మాటి మాటికి పక్క రాష్ట్రాలకు వెళ్తున్నారంటూ విమర్శలు చేసిన జగన్.. ఇప్పుడు అదే రూట్ లో వెళ్తున్నారు. యలహంక ప్యాలెస్‌లో మకాం వేస్తున్నారు. దీనిపైనా అధికార కూటమి పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జరిగిన పనులు, అక్రమాలపై వరుసగా కేసులు నమోదవుతున్నాయి. కూటమి ప్రభుత్వం విచారణలకు ఆదేశిస్తోంది. లేటెస్ట్‌గా లిక్కర్ కేసులో అక్రమాలు వెలుగులోకి తెచ్చేందుకు విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశారు. 2019 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకూ మద్యం విధానం ముసుగులో ఏం జరిగింది. ఎవరెవరు ఎంత నొక్కారన్న విషయాలపై సిట్ తేల్చబోతోంది. ఇదే కేసుపై గతేడాది సెప్టెంబర్ 23న ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ప్రభుత్వ పెద్దలకు సన్నిహితులు, బినామీలకు నిర్దేశిత కమీషన్లు చెల్లించిన మద్యం సరఫరా కంపెనీలకే అత్యధిక శాతం కొనుగోలు ఆర్డర్లు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. సో దీనిపై పాలకు పాలు నీళ్లకు నీళ్లు తేల్చేయబోతున్నారు. దీనిపైనా జగన్ గరం గరం అవుతున్నారు. మద్యం లింకులకు తమ పార్టీ వాళ్లకు ఏం సంబంధం అంటున్నారు. ఇప్పటికే వైసీపీలో చాలా మందికి కేసుల భయం పట్టుకుంది. నందిగం సురేశ్, కుక్కల విద్యాసాగర్, బోరుగడ్డ అనిల్ లాంటి వారు జైలుకెళ్లారు. సజ్జల విచారణ ఎదుర్కొన్నారు. కేసులు.. కోర్టులు విచారణలంటూ తిరుగుతున్నారు. ఇంకొందరైతే రాష్ట్రం వదిలేసి తమ సొంత పనులు చూసుకునేందుకు వెళ్లిపోతున్నారంటున్నారు. సిచ్యువేషన్ ఇలాగే ఉంటే పార్టీ సంగతేంటన్న ప్రశ్నలూ వస్తున్నాయి. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో ఎంతమందిపై అక్రమ కేసులు పెట్టారో గుర్తు చేసుకోవాలని మంత్రి లోకేష్ కౌంటర్ ఇచ్చారు. నాయకుడు ఒకటి చెప్పారంటే దాన్ని కచ్చితంగా ఫాలో అయి అందరికీ ఆదర్శంగా ఉండాలి. కానీ జగన్ విషయంలో అలా జరగడం లేదు. ప్రభుత్వాన్ని నిలదీస్తానంటున్న మాజీ సీఎం అసెంబ్లీకి మాత్రం వెళ్లడానికి ఇష్టం చూపడం లేదు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 190 ప్రకారం 60 రోజుల పాటు ఒక ఎమ్మెల్యే సభ అనుమతి లేకుండా అన్ని సమావేశాలకు గైర్హాజరైతే, సభ అతని స్థానాన్ని ఖాళీగా ప్రకటించవచ్చని చెబుతోంది. అయితే 60 రోజుల వ్యవధిని లెక్కించడంలో, సభను ప్రోరోగ్ చేసిన లేదా వరుసగా నాలుగు రోజుల కంటే ఎక్కువ కాలం వాయిదా వేసిన కాలానికి లెక్కలోకి తీసుకోవద్దన్న నిబంధన ఉంది. సో వేటు పడకుండా ఉండాలంటే అసెంబ్లీకి వచ్చి టెక్నికల్ గా సంతకం చేసి వెళ్లేలా చూసుకుంటారన్న టాక్ వినిపిస్తోంది. మొత్తంగా గత ఐదేళ్లలో ఎలా విధ్వంసం చేశారో కూటమి పార్టీలు లెక్కలతో సహా వినిపిస్తున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# మంత్రి సుభాష్ కు డేంజర్ బెల్స్



విజయవాడ, ఫిబ్రవరి 8, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ ఎన్నికలు పూర్తయ్యి ఫలితాలు వెలువడ్డాక అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఒకటే టాపిక్ నడిచింది.. అదృష్టం ఆయనదే అంటూ కేవలం పొలిటికల్ సర్కిల్స్‌లో మాత్రమే కాదు అన్ని వర్గాల్లోనూ ఈ మాట వినిపించింది. ఇక కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మంత్రివర్గ ఏర్పాటులో మంత్రులు పేర్లు జాబితాలో అనూహ్యంగా ఆయనపేరు రావడం అదృష్టం అంటే మాములు అదృష్టం కాదు. మొత్తం మీద నక్కతోక తొక్కాడురా... అంటూ అన్ని వర్గాల ప్రజలు తెగ చర్చించుకున్నారు. పార్టీలోకి వచ్చి నెలరోజులు గడవకుండానే ఎమ్మెల్యే టిక్కెట్టు దక్కించుకుని, ఆపై ఎమ్మెల్యేగా గెలిచి, ఏకంగా మంత్రి పదవినే కొట్టేశారంటూ వస్తోన్న న్యూస్ నెట్టింట తెగ చక్కర్లు కొట్టాయి. ఎప్పటి నుంచో పార్టీలో సీనియర్లుగా ఉన్నవారికి సైతం దక్కని అవకాశం దక్కిన ఆయనే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్. అందుకే సుభాష్‌కు మంత్రి పదవి దక్కడం చాలా మందికి మింగుడుపడని అంశంగా మారింది. ఇదిలా ఉంటే సుభాష్‌పై పలు ఆరోపణలు ఇటీవల కాలంలో వెల్లువెత్తుతున్నాయి. పార్టీ సభ్యత్వాలు, పట్టభద్రుల ఓటు నమోదు విషయంలో స్వయంగా చంద్రబాబు నుంచే అక్షింతలు పడటం తెలిసిందే. ఇప్పుడు అనుచరుల తీరు మంత్రి సుభాష్‌కు తలనొప్పిగా మారుతోంది. శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన మంత్రి వాసంశెట్టి సుభాష్ స్వస్థలం అమలాపురం. ఆయన టీడీపీలోకి రాకముందు వైసీపీలో ఉన్నారు. ఆయన సామాజిక వర్గానికి చెందిన కొందరు యువకులు మంత్రి పేరు చెప్పుకుని దందాలు చేస్తున్నారు. పి.గన్నవరం మండల పరిధిలో ఇటీవల ఇసుక తవ్వకాలకు సంబందించి ఓ వివాదంలో ఇదే జరిగింది. తాము మంత్రి సుభాష్ మనుషులమని ఏం చేసుకుంటారో చేసుకోండని డైరెక్ట్‌గా తహసీల్దార్‌నే బెదిరించారట. అసలు విషయం ఏంటంటే... పి.గన్నవరంలో గోదావరి చెంతన ఇసుక తవ్వుతున్న జేసీబీని తహసీల్దార్ పల్లవి సీజ్ చేయించారు. వెంటనే అక్కడకు చేరుకున్న కొందరు యువకులు వారిపై విరుచుకుపడ్డారు. మంత్రి మనుషులమని దుర్భాషలాడారని అక్కడి అధికారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అంబాజీపేటకు చెందిన ఓదళిత యువకుడిని సుభాష్ అనుచరులమని కొందరు అమలాపురంలో చావబాదారు.. దీనిపై మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసి సుభాష్ నీ ప్రవర్తన మార్చుకోవాలంటూ హెచ్చరించారు. ఇలా అనేక ఘటనలో మంత్రి సుభాష్ పేరుతో ముడిపడి ఉండడం ప్రజల్లో చులకన అవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. కార్మిక శాఖ మంత్రి సుభాష్ ప్రాతినిధ్యం వహిస్తున్న రామచంద్రపురం నియోజకవర్గంలోనూ అనుచరుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రచారం జరుగుతోంది.. ఓ భూమిని కబ్జా విషయంలో సుభాష్ అనుచరులు కీలకంగా ఉన్నారన్నది ఓ కుటుంబం తీవ్రంగా ఆరోపించింది. ఉద్యోగాలు ఇప్పిస్తామని వసూళ్లపర్వం మొదలుపెట్టినట్లు మంత్రి ముఖ్య అనుచరుడిపై ఆరోపణలు వెల్లువెత్తాయి. పలు నియోజకవర్గాల్లో ఇసుక రీచ్‌లకు సంబందించి మంత్రి సుభాష్ అనుచరులు దందా చేస్తున్నారని పలువురు ఎమ్మెల్యేలు కూడా అధిష్టానానికి ఫిర్యాదు చేయించినట్లు సమాచారం. వీటన్నింటికి తోడు శాఖాపరంగా కూడా సుభాష్‌పై చంద్రబాబు సానుకూలంగా లేరని చెబుతున్నారు. మంత్రిమండలి సమావేశంలో విడుదల చేసిన ర్యాంకుల్లో ఆయన ఆఖరి స్థానంలో ఉండటం దీనికి నిదర్శనం అంటున్నారు. ఇలా ఇంటా బయట తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు సుభాష్

# ఆ ముగ్గురిలో ఎవరికి...ఉత్తరాంధ్ర పీఠంపై ఆశలు

విశాఖపట్టణం, ఫిబ్రవరి 8, వైసీపీ సభ్యత్వానికి, ఎంపీ పదవికి రాజీనామా చేశారు విజయసాయిరెడ్డి. దీంతో ఫ్యాన్ పార్టీలో ఆయన శకం ముగిసింది. ఆయన రాజీనామాతో ఉత్తరాంధ్ర నేతలు సంబరాలు చేసుకున్నారు. స్థానికేతర నాయకుడ్ని తమ నెత్తిన రుద్దుతున్నారంటూ కొందరు గుర్రుగా ఉన్నారు. సాయిరెడ్డి వెళ్లిపోవడంతో నేతలు రిలీఫ్‌గా ఫీలవుతున్నారు. ఈసారి ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్ పదవి తమ ప్రాంతం వారికి దక్కుతుందనే ఆలోచనలో ఉన్నారు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నేతలు. ఈ పదవికి ఉత్తరాంధ్ర నుంచి ముగ్గురు నేతలు పోటీపడుతున్నారట. తొలుత ఈ పదవి వైవీ సుబ్బారెడ్డి అప్పగించాలని ప్లాన్ చేసిందట వైసీపీ హైకమాండ్. కాకపోతే ఉత్తరాంధ్ర నేతల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైనట్టు సమాచారం. వైవీ హయాంలో కేవలం రెండు సీట్లకు పార్టీ పరిమితమైందని, ఆయనకు ఇస్తే కేడర్ చెదిరిపోయే ప్రమాదముందని నేతలు అధిష్టానం వద్ద ప్రస్తావించారట. ఆ పదవికి ఉత్తరాంధ్ర నేతలను నియమించాలనే ఆలోచన చేస్తోంది. ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ పదవికి ముగ్గురు నేతలు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా మాజీ మంత్రులే కావడం గమనార్హం. ఒకరు ధర్మాన ప్రసాదరావు, మరొకరు బొత్స సత్యనారాయణ, ఇంకొకరు గుడివాడ అమర్నాథ్. తొలుత ఈ పదవిని ధర్మాన ప్రసాదరావు లేదా కృష్ణదాస్‌కు ఇవ్వాలని భావించిందట. తర్వాత ఏమైందోగానీ వెనక్కి తగ్గిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఓటమి తర్వాత ప్రసాదరావు పార్టీలో యాక్టివ్‌గా లేరు. కేడర్‌ను పలకరించిన పాపాన పోలేదు. జగన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశాలకు, ఆందోళన కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఒకవేళ ఆ పదవి ఇచ్చినా న్యాయం చేస్తారన్న నమ్మకం నేతల్లో కనిపించలేదు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేరు వెలుగులోకి వచ్చింది. తొలుత ఆయనను ఆ పదవి ఇవ్వాలని భావించినా, ఎందుకోగానీ ఆ పార్టీ వెనక్కి తగ్గిందని సమాచారం. కేవలం ప్రత్యర్థులపై విమర్శలు తప్పితే.. నేతలు, కేడర్‌తో ఆయనకు అంతగా సంబంధాలు లేవన్నది వైసీపీ అంతర్గత రిపోర్టులో తేలిందట. దీంతో ఆయన్ని పక్కన పెట్టేసినట్టు తెలుస్తోంది. ఇక మూడో వ్యక్తి మాజీ మంత్రి, మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ రేసులో ఉన్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ పదవి ఆయనకు దక్కే అవకాశమున్నట్లు తెలుస్తోంది. మొన్నటి ఎన్నికల్లో ఓటమి తర్వాత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత మండలిలో అడుగుపెట్టడం, ప్రతిపక్ష నేతగా కేబినెట్ ర్యాంకు సొంతం చేసుకున్నారు. ఆ తరహా హోదా వైసీపీలో కేవలం బొత్సకు మాత్రమే ఉంది. బొత్స సామాజిక వర్గం విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో బలంగా ఉంది. నేతలను సమన్వయం చేసి కలిసి పని చేసిన నేతగా ముద్ర ఉంది. ఆయనకు ధీటైన నేత లేకపోవడంతో కలిసి రావడం ఖాయమని అంటున్నారు. రేపో మాపో ఉత్తర్వులు రావచ్చన్నది బొత్స మద్దతుదారుల మాట. మరి హైకమాండ్ బొత్సకు ప్రయార్టీ ఇస్తుందా? ఎలాగూ ప్రతిపక్ష నేతగా ఉండడంతో మరొకరికి ఆ పదవి ఇవ్వాలనే ఆలోచనలో ఉందా? ఇలాంటి ప్రశ్నలు ఉత్తరాంధ్ర నేతలను వెంటాడుతున్నాయి. కాకపోతే కడప ఎంపీ అవినాష్ రెడ్డికి ఇచ్చినా ఆశ్చర్యపోనకర్లేదని అంటున్నారు. గడిచిన పదేళ్లు ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్ పదవిని దగ్గరవాళ్లకు మాత్రమే ఇచ్చారు జగన్. ఇప్పుడు అవినాష్ రెడ్డికి ఇచ్చినా ఆశ్చర్యపోనకర్లేదని అంటున్నారు. మొత్తానికి ఈ గాసిప్స్‌కు తెరపడాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయక తప్పదు మరీ

# టీడీపీలో జగన్ పై చర్చోపచర్చలు

కాకినాడ, ఫిబ్రవరి 8, సీపీ అధినేత వైఎస్ జగన్ ను తక్కువగా అంచనా వేయడం ఎంత మాత్రం తగదని టీడీపీ సీనియర్ నేతలు సూచిస్తున్నారు. జగన్ మీద కేవలం విమర్శలు చేస్తే సరిపోదని తాము చేసిన అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేయాలని కూడా చెబుతున్నారు. జగన్ అండర్ ఎస్టిమేట్ వేస్తే రాజకీయంగా ఇబ్బందులు తప్పవని కూడా హెచ్చరిస్తున్నారు. ఈ విషయం చంద్రబాబుకు కూడా తెలియంది కాదు. జగన్ ను సాదాసీదాగా వదిలేసే నేత మాత్రం కాదు. జగన్ అన్ని రకాలుగా బలంగానే ఉన్నారు. గత ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసినా నలభై శాతం ఓట్లు వైసీపీకి వచ్చాయంటే ఎంత స్ట్రాంగ్ గా నియోజకవర్గాల్లో పాతుకు పోయారో వేరే చెప్పాల్సిన పనిలేదు. నిజానికి జగన్ బలం లీడర్లు కాదు. క్యాడర్. ఓటు బ్యాంకు. జగన్ కు ఇప్పటికీ తనకంటూ ఒక ప్రత్యేక మైన ఓటు బ్యాంకును క్రియేట్ చేసుకున్నారు. 2014 నుంచి ఆ ఓటు బ్యాంకు చెక్కు చెదరడం లేదు. పైగా పెరగడమే తప్పించి తగ్గడం అనేది జరగదన్నది కూటమి నేతలకు తెలియంది కాదు. నియోజకవర్గాల్లో బలమైన క్యాడర్ ఉండటంతో పాటు నేతలు కూడా ఉన్నారు. ద్వితీయ శ్రేణి నేతలు కూడా బలవంతులైన వారు న్నారు. సామాజికవర్గం పరంగానూ, ఆర్థికంగానూ బలమైన నేతలుండటం ఫ్యాన్ పార్టీకి ప్లస్ పాయింట్ అని చెప్పాలి. అంతే తప్ప అలా గాలికి వచ్చి ఇలా వెళ్లిపోయే నేత కాదన్నది చంద్రబాబుకు కూడా తెలుసు. అందుకే జగన్ విషయంలో ఆచితూచి వ్యవహరించాలి.. తమ పార్టీలకు చెందిన ఓటు బ్యాంకు ప్రతి ఎన్నికల్లో మారుతుంటుంది తప్పించి జగన్ ది స్ట్రాంగ్ అయిన ఓటు బ్యాంకు. రాజశేఖర్ రెడ్డి ఏర్పరచిని ఓటు బ్యాంకును కొల్లగొట్టడమంటే అంత ఈజీ కాదన్న విషయం అందరికీ తెలుసు. అదే సమయంలో బేస్ లెవెల్లో కరుడు కట్టిన కార్యకర్తల బలం కూడా అదనం కావడంతో పాటు జగన్ ఆర్థికంగా బలవంతుడు కావడంతో ఏ ఎన్నికల్లోనైనా ఎదుర్కొనడం అంత సులువు కాదు. అందులోనూ ఒంటరిగా పోటీ చేసి గెలుపొందడం సాధ్యం కాదన్నది ఇటు చంద్రబాబుకు, అటు పవన్ కల్యాణ్ కు తెలియంది కాదు. జగన్ అధికారంలోకి రానివ్వకుండా అడ్డుకోవడానికి కూటమి ని కంటిన్యూ చేయడం తప్ప మరోదారి వారికి లేదు. అందుకే జగన్ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకూడదని సీనియర్ నేతలు పదే పదే చెబుతున్నారు. జగన్ కు ఉన్న ఇమేజ్ ను కూడా తగ్గించాలనుకోవడం వృథా ప్రయాసే అవుతుందని, అందువల్ల మొన్నటి ఎన్నికల్లో పోలయిన ఓట్లు పక్కకు పోకుండా చూసుకోవడం, కూటమి పార్టీ క్యాడర్ ను కలసికట్టుగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం వంటివి చేయాల్సి ఉంటుందన్నది ఎక్కువ మంది అభిప్రాయంగా వినిపిస్తుంది.

# భారత్ మాలలోకి.. బెజవాడ బైపాస్

విజయవాడ, ఫిబ్రవరి 8, విజయవాడ వాసుల దశాబ్దాల కల సాకారం కాబోతోంది. ట్రాఫిక్ వల్ల ఎన్నో ఏళ్లుగా పడుతున్న నరకయాతన నుంచి విముక్తి లభించనుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విజయవాడ పశ్చిమ బైపాస్ దాదాపు పూర్తి కావొచ్చింది. ఈ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కోల్‌కత్తా-చెన్నై ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా విజయవాడలో మరీ ఎక్కువ. ఈ పరిస్థితి చెక్ పెట్టాలని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంట్లో భాగంగా.. జాతీయ రహదారిపై రద్దీని తగ్గించడానికి బైపాస్ రోడ్డును నిర్మించాలని సంకల్పించింది. దీని ద్వారా విజయవాడ నగరంలోకి వెళ్లకుండానే హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై వెళ్లేలా నిర్మాణం చేపట్టారు. అమరావతికి కనెక్టివిటీ పెంచడం కోసం 20017లో అప్పటిలో ప్రభుత్వం పక్కా ప్రణాళిక రూపొందించింది. గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి నుంచి.. మంగళగిరి సమీపంలోని కాజా టోల్‌గేట్ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని ప్రతిపాదించింది. 47 కిలోమీటర్ల మేర దీన్ని నిర్మించాలని ప్లాన్ చేశారు. దీనికోసం భూసేకరణ చేసి.. ఆరు వరుసల నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ సిద్ధం చేసి.. అప్పటి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. కేంద్రం ఈ ప్రాజెక్టును భారత్ మాలలో చేర్చి.. నిర్మాణ బాధ్యతలను జాతీయ రహదారుల విభాగానికి అప్పగించింది. దీన్ని పలు ప్యాకేజీలుగా విభజించి నిర్మాణ పనులు చేపట్టారు. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి వరకు ప్యాకేజీ 3గా ప్రకటించి.. నిర్మాణ బాధ్యతలను మేఘా సంస్థకు అప్పగించారు. గొల్లపూడి నుంచి కాజా టోల్‌గేట్ వరకు ప్యాకేజీ 4గా విభజించి.. నవయుగ, ఆదానీ గ్రూప్ సంస్థలకు నిర్మాణ బాధ్యతలు ఇచ్చారు. 2021లో నిర్మాణ సంస్థలు పనులు ప్రారంభించి.. శరవేగంగా చేశాయి. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి మార్గంలో దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయి. విజయవాడ పశ్చిమ బైపాస్ రోడ్డు పనులను రూ.11,048 కోట్లతో చేపట్టారు. తాజాగా నిర్మించే రోడ్డు నిర్మాణంలో ప్రమాదాలకు తావు లేకుండా భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ బైపాస్ నిర్మాణంతో.. విజయవాడ శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందున్నాయి.

# భారత్ మాలలోకి.. బెజవాడ బైపాస్

విజయవాడ, ఫిబ్రవరి 8, విజయవాడ వాసుల దశాబ్దాల కల సాకారం కాబోతోంది. ట్రాఫిక్ వల్ల ఎన్నో ఏళ్లుగా పడుతున్న నరకయాతన నుంచి విముక్తి లభించనుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విజయవాడ పశ్చిమ బైపాస్ దాదాపు పూర్తి కావొచ్చింది. ఈ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కోల్‌కత్తా- చెన్నై ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా విజయవాడలో మరీ ఎక్కువ. ఈ పరిస్థితి చెక్ పెట్టాలని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంట్లో భాగంగా.. జాతీయ రహదారిపై రద్దీని తగ్గించడానికి బైపాస్ రోడ్డును నిర్మించాలని సంకల్పించింది. దీని ద్వారా విజయవాడ నగరంలోకి వెళ్లకుండానే హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై వెళ్లేలా నిర్మాణం చేపట్టారు. అమరావతికి కనెక్టివిటీ పెంచడం కోసం 20017లో అప్పటిలో ప్రభుత్వం పక్కా ప్రణాళిక రూపొందించింది. గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి నుంచి.. మంగళగిరి సమీపంలోని కాజా టోల్‌గేట్ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని ప్రతిపాదించింది. 47 కిలోమీటర్ల మేర దీన్ని నిర్మించాలని ప్లాన్ చేశారు. దీనికోసం భూసేకరణ చేసి.. ఆరు వరుసల నిర్మాణానికి సంబంధించి డీపీఆర్ సిద్ధం చేసి.. అప్పటి కేంద్ర ప్రభుత్వానికి పంపింది. కేంద్రం ఈ ప్రాజెక్టును భారత్ మాలలో చేర్చి.. నిర్మాణ బాధ్యతలను జాతీయ రహదారుల విభాగానికి అప్పగించింది. దీన్ని పలు ప్యాకేజీలుగా విభజించి నిర్మాణ పనులు చేపట్టారు. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి వరకు ప్యాకేజీ 3గా ప్రకటించి.. నిర్మాణ బాధ్యతలను మేఘా సంస్థకు అప్పగించారు. గొల్లపూడి నుంచి కాజా టోల్‌గేట్ వరకు ప్యాకేజీ 4గా విభజించి.. నవయుగ, ఆదానీ గ్రూప్ సంస్థలకు నిర్మాణ బాధ్యతలు ఇచ్చారు. 2021లో నిర్మాణ సంస్థలు పనులు ప్రారంభించి.. శరవేగంగా చేశాయి. చిన్నఅవుటుపల్లి నుంచి గొల్లపూడి మార్గంలో దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయి. విజయవాడ పశ్చిమ బైపాస్ రోడ్డు పనులను రూ.11,048 కోట్లతో చేపట్టారు. తాజాగా నిర్మించే రోడ్డు నిర్మాణంలో ప్రమాదాలకు తావు లేకుండా భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ బైపాస్ నిర్మాణంతో.. విజయవాడ శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందున్నాయి. గతంలో విజయవాడ నుంచి నున్న వైపు వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గాం లేదు. దీంతో ఆవైపు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదు. ఇప్పుడు ఈ బైపాస్ నిర్మాణంతో.. ఆ ప్రాంత రూపురేఖలు మారిపోయాయి. ఈ రోడ్డును అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి నిర్మించారు. 100 కిలోమీటర్ల వేగంతో వెళ్లేలా దీన్ని నిర్మించారు. పరిమిత వేగం దాటితే గుర్తించేలా.. స్పీడ్ గన్స్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అటు సోలార్ సిస్టమ్ లైటింగ్ ఏర్పాటు చేశారు. రోడ్డు మొత్తం వీటిని అమర్చారు. ఎక్కడా చీకటి ఉండకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక ప్రమాదాలు జరగకుండా.. అవసరమైన ప్రతిచోటా సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. స్పీడ్ తగ్గించాల్సిన ప్రాంతాల్లో ఇండికేషన్స్ పెట్టారు. పశ్చిమ బైపాస్ నిర్మాణంతో.. దీనివెంట రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలిశాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు భూములు కొనుగోలు చేయడంతో.. ధరలు బాగా పెరిగాయని అక్కడి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఈ మొక్క ఒక్కసారి తింటే చాలు.. వద్దన్నా పడక గదిలో రెచ్చిపోతారు



జిన్సెంగ్ ఒక ప్రసిద్ధ మూలికా ఔషధం, దీనిని శతాబ్దాలుగా సాంప్రదాయ వైద్యంలో ఉపయోగిస్తున్నారు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది, కానీ కొన్ని దుష్ప్రభావాలను కూడా కలిగి ఉంది.జిన్సెంగ్ మెదడు పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తి, నేర్చుకోవడం మరియు ఏకాగ్రతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.జిన్సెంగ్ రోగనిరోధక వ్యవస్థను బలపడుతుంది. ఇది శరీరాన్ని వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది.జిన్సెంగ్ ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరచడానికి మరియు ఆందోళనను తగ్గించడానికి సహాయపడుతుంది.జిన్సెంగ్ శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడుతుంది. ఇది అలసటను తగ్గించి పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. అయితే శ?ంగార సమస్యలతో బాధపడేవారికి జిన్సెంగ్ ఓ అద్భుత ఔషధంగా చెప్పవచ్చు. ఈ వారం నక్కతోక తొక్కే రాశులవారు వీరే! జిన్సెంగ్ యొక్క కొన్ని లైంగిక ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి: జిన్సెంగ్ పురుషులలో లైంగిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జిన్సెంగ్ టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచడానికి సహాయపడుతుంది, ఇది పురుషులలో లైంగిక కోరిక పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. జిన్సెంగ్ అంగస్తంభన పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది, ఇది పురుషులలో లైంగిక సంతృప్తిని పెంచడానికి సహాయపడుతుంది.జిన్సెంగ్ స్త్రీలలో లైంగిక కోరికను పెంచడానికి సహాయపడుతుంది, ఇది లైంగిక సంతృప్తిని పెంచడానికి సహాయపడుతుంది.జిన్సెంగ్ అలసటను తగ్గించడానికి సహాయపడుతుంది, ఇది లైంగిక పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది.జిన్సెంగ్ ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది, ఇది లైంగిక పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది.జిన్సెంగ్ యొక్క మోతాదు వ్యక్తిని బట్టి మారుతుంది. జిన్సెంగ్ యొక్క దుష్ప్రభావాలు: జిన్సెంగ్ వికారం, వాంతులు, అతిసారం మరియు మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. జిన్సెంగ్ నిద్రకు భంగం కలిగిస్తుంది, నిద్రలేమికి దారితీస్తుంది.జిన్సెంగ్ రక్తపోటును పెంచుతుంది లేదా తగ్గిస్తుంది. జిన్సెంగ్ తలనొప్పిని కలిగిస్తుంది. జిన్సెంగ్ చర్మపు దద్దుర్లకు కారణమవుతుంది. జిన్సెంగ్ ఆందోళన, చిరాకు, హృదయ స్పందన రేటు పెరుగుదల మరియు మూర్ఛలకు కారణమవుతుంది.జిన్సెంగ్ యొక్క దుష్ప్రభావాలు వ్యక్తిని బట్టి మారుతూ ఉంటాయి. కొంతమందికి ఎటువంటి దుష్ప్రభావాలు ఉండకపోవచ్చు, మరికొందరికి తీవ్రమైన దుష్ప్రభావాలు కలగవచ్చు.జిన్సెంగ్ ఒక సహజ నివారణ, ఇది లైంగిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. అయితే, జిన్సెంగ్ తీసుకునే ముందు మీ వైద్యుడితో మాట్లాడటం చాలా ముఖ్యం.

# ఉల్లిపాయలు, తేనె కలిపి తీసుకుంటే మగవారిలో కలిగే మహాద్భుత మార్పులు ఇవే!

ఉల్లిపాయలు  మరియు తేనె ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. వీటిని కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి చాలా రకాలుగా మేలు జరుగుతుందని ఆయుర్వేదం, సిద్ధ వైద్యం, మరియు అనేక ఇతర సంప్రదాయ వైద్య పద్ధతులు సూచిస్తున్నాయి. ముఖ్యంగా, పురుషుల్లో వీర్య కణాల సంఖ్య మరియు నాణ్యత ) మెరుగుపడే అవకాశం ఉందని కొంత పరిశోధన చెబుతోంది. ఉల్లిపాయలు – వీర్య కణాల పెరుగుదల ఉల్లిపాయలు సహజసిద్ధమైన యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లను కలిగి ఉంటాయి. వీటి వల్ల శరీరంలో ఉచిత రాడికల్స్ తగ్గుతాయి. అధిక ఉచిత రాడికల్స్ వల్ల వీర్య కణాల నాశనం జరుగుతుంది. అయితే, ఉల్లిపాయల్లో ఉండే క్వెర్సిటిన్  అనే పదార్థం వీర్య కణాలను రక్షించడంలో సహాయపడుతుంది.టెస్టోస్టెరోన్ స్థాయిలను పెంచుతుంది. వీర్యకణాలు గర్భాశయంలో చురుకుగా ఉండేందుకు సహాయపడుతుంది. 'తండేల్'ను నిలబెట్టింది నాగ చైతన్య కాదు అతనే.. లేదంటే సినిమా గల్లంతే.. ! తేనె –వీర్య కణాల పెరుగుదల తేనె సహజసిద్ధమైన ఔషధ గుణాలు కలిగిన పోషకాహారం. ఇది పురుషుల ఫెర్టిలిటీ మెరుగుపరచడంలో సహాయపడుతుందని పరిశోధన చెబుతోంది.టెస్టోస్టెరోన్ స్థాయిలను పెంచుతుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్లువీర్యకణాలను రక్షించి ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.నరాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే గుణాలు తేనెలో ఉన్నాయి. వీర్య నాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరచి, వీర్య కణాల బలాన్ని పెంచుతుంది. ఉల్లిపాయలు తేనే హార్మోన్లను ఎలా ప్రభావితం చేస్తాయి? ఉల్లిపాయలు ల్యూటినైజింగ్ హార్మోన్  ఉత్పత్తిని పెంచేలా చేస్తాయి. ఇది పురుషుల్లో టెస్టోస్టెరోన్ స్థాయిలను పెంచేందుకు సహాయపడుతుంది. శృంగార సామర్థ్యాన్ని పెంచే సహజ ఔషధంగా పనిచేయడంతో పాటు వీర్య కణాలను బలపరేచే గుణాలు కలిగి ఉన్నాయి. తేనెలో ఉండే ఫైటోన్యూట్రియంట్లు శరీరంలో హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరిచేలా సహాయపడతాయి . అంతే కాకుండాతేనెను తినడం వల్ల శరీరంలో కొవ్వు తగ్గి టెస్టోస్టెరోన్ ఉత్పత్తి ఎక్కువగా జరుగుతుంది. ఉల్లిపాయల ఓ తేనె మిశ్రమం రక్తనాళాలను శుభ్రంగా ఉంచి రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది. ఇది ప్రత్యేకంగా పీనిస్ వైపు ఎక్కువ రక్త ప్రవాహాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఆధునిక జీవన శైలిలో ఎక్కువ ఒత్తిడి (ాబితీవబబ) కారణంగా వీర్య కణాల నాశనం జరుగుతుంది. ఉల్లిపాయలు మరియు తేనె కోర్టిసోల్  తగ్గించి, మెదడు శక్తిని పెంచుతాయి. శరీరంలో హార్మోన్ల సమతుల్యత పెరిగితే నిద్ర సమస్యలు తగ్గుతాయి. ఇది కూడా పురుషుల వీర్య నాణ్యతను పెంచేలా సహాయపడుతుంది. "నిద్రలో ఈ రకమైన కలలు వస్తున్నాయా.. బీ కేర్ ఫుల్ !" ఎలా తీసుకోవాలి? ఉల్లిపాయ రసం ఓ తేనె మిశ్రమం కలిపి తీసుకోవాలి. తాజా ఉల్లిపాయ రసం (1 టీస్పూన్) + తేనె (1 టీస్పూన్) కలిపి రోజుకు 2 సార్లు తీసుకుంటే మంచిది. అంతే కాకుండా ఉల్లిపాయల ఓ తేనె సూప్ రూపంలోనూ, ఉల్లిపాయ ముక్కలను ఉడకబెట్టి, తేనె కలిపి తీసుకోవచ్చు. ఆతిబఇశ్రీజీతివవతీ: ఈ సమాచారం కేవలం సాధారణ అవగాహన కోసం మాత్రమే. వైద్య సలహాకు బదులుగా కాదు. ఏదైనా ఆరోగ్య సమస్యల విషయంలో మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.




# డేంజర్ వ్యాధులను సహితం మట్టుపెట్టు పెట్టే సూపర్ ఫుడ్ !.. రోజూ ఇలా ట్రై చేయండి.

క్వినోవా అనేది పోషకాలను సమృద్ధిగా కలిగి ఉన్న శక్తివంతమైన ధాన్యం. ఇది ప్రధానంగా దక్షిణ అమెరికా దేశాల్లో ఉత్పత్తి అవుతూ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య స్నేహితుల ఆహార జాబితాలో కీలకంగా మారింది. ఇది ప్రోటీన్లకు గొప్ప మూలంగా ఉండటమే కాకుండా, గ్లూటెన్-ఫ్రీ ఫుడ్ కావడం వల్ల చాలా మంది ఆరోగ్య పరంగా దీన్ని తమ డైట్‌లో భాగం చేసుకుంటున్నారు. దీన్ని ఆహారంగా చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. క్వినోవా యొక్క ప్రయోజనాలు: క్వినోవాలో మన శరీరానికి అవసరమైన తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇది శాకాహారులు మరియు శాఖాహారులకు ప్రోటీన్ యొక్క గొప్ప మూలం. దీనిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది . మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. క్వినోవాలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ ః వంటి అనేక ముఖ్యమైన విటమిన్లు , ఖనిజాలు ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి చాలా అవసరం. ఈ ధాన్యంలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి మన శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి . క్యాన్సర్, గుండె జబ్బుల వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ంశ్రీబనీ ఖీవజీట ఈ వారం నక్కతోక తొక్కే రాశులవారు వీరే! క్వినోవా గ్లూటెన్ రహితమైనది, కాబట్టి ఇది ఉదరకుహర వ్యాధి లేదా గ్లూటెన్ సెన్సిటివిటీ ఉన్నవారికి మంచి ఎంపిక. దీనిలో ఫైబర్, ప్రోటీన్ అధికంగా ఉండటం వల్ల ఇది మనకు ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన మనం తక్కువ ఆహారం తీసుకుంటాము మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. క్వినోవాలో మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఒమేగా –3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. క్వినోవాలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది , డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దీనిని అన్నం లాగా వండుకోవచ్చు లేదా సలాడ్లు, సూప్‌లు, స్మూతీలలో కూడా ఉపయోగించవచ్చు. దీనిని పిండిగా కూడా ఉపయోగించి రొట్టెలు, ఇతర బేక్ చేసిన వస్తువులను తయారు చేయవచ్చు. ఇది పోషకమైన ఆరోగ్యకరమైన ఆహారం. దీనిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.



# మద్యం తాగుతున్నారా..? అయితే మీకు ఆ కష్టం వచ్చినట్టే..!


ప్రస్తుతం ఉన్న సమాజంలో ఆల్కహాల్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైంది. నేటి జీవనశైలిలో పురుషులు, మహిళలు ఇద్దరూ బహిరంగంగా మద్యం సేవిస్తున్నారు.తాగేవారికి తాగడానికి ఒక సాకు అవసరమని మీరు వినే ఉంటారు.అది ఇంట్లో పార్టీ అయినా, స్నేహితులతో విహారయాత్ర అయినా లేదా ఆ రోజు అలసట, ఒత్తిడిని వదిలించుకోవడానికి మద్యం సేవిస్తూ ఉంటారు.అయితే మద్యం తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ముఖ్యంగా చాలా మందికి సంతానోత్పత్తి సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రస్తుతం జనరేషన్‌లో 20 శాతానికి పైగానే సంతానోత్పత్తి సమస్యలతో బాధపడుతున్నారు.మద్యం తాగడం వల్ల పునరుత్పత్తి వ్యవస్థపై కొన్ని ప్రతికూల ప్రభావాలు ఉంటాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మద్యం తాగడం వల్ల పురుషులలో: మద్యం తాగడం వల్ల స్పెర్మ్ కౌంట్ తగ్గిపోవచ్చు, స్పెర్మ్ కదలిక తగ్గిపోవచ్చు మరియు స్పెర్మ్ ఆకారం మారిపోవచ్చు.



దీనివల్ల గర్భధారణ కష్టం కావచ్చు. మద్యం తాగడం వల్ల టెస్టోస్టెరాన్ ఉత్పత్తి తగ్గిపోవచ్చు, ఇది పురుషులలో లైంగిక కోరికను మరియు పునరుత్పత్తి సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. మద్యం తాగడం వల్ల అంగస్తంభన సమస్యలు వచ్చే అవకాశం ఉంది, ఇది కూడా గర్భధారణను కష్టతరం చేస్తుంది. ఈ వారం నక్కతోక తొక్కే రాశులవారు వీరే! మద్యం తాగడం వల్ల మహిళలలో: మద్యం తాగడం వల్ల గర్భధారణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది, ఇది గర్భధారణను కష్టతరం చేస్తుంది.మద్యం తాగడం వల్ల హార్మోన్ల అసమతుల్యత వచ్చే అవకాశం ఉంది, ఇది పునరుత్పత్తి వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. గర్భధారణ సమయంలో మద్యం తాగడం వల్ల గర్భస్రావం అయ్యే ప్రమాదం పెరుగుతుంది. మద్యం తాగడం మరియు గర్భధారణ: మీరు గర్భం ధరించడానికి ప్రయత్నిస్తుంటే, మద్యం తాగడం మానేయడం లేదా తగ్గించడం మంచిది.మీరు గర్భవతిగా ఉంటే, మద్యం తాగడం పూర్తిగా మానేయాలి. ముగింపు: మద్యం తాగడం వల్ల పిల్లలు పుట్టడం కష్టమవుతుందా లేదా అనే దానిపై ఖచ్చితంగా చెప్పలేము, అయితే మద్యం తాగడం వల్ల పునరుత్పత్తి వ్యవస్థపై కొన్ని ప్రతికూల ప్రభావాలు ఉంటాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మీరు గర్భం ధరించడానికి ప్రయత్నిస్తుంటే, మద్యం తాగడం మానేయడం లేదా తగ్గించడం మంచిది.

# ఈ ఆకులు రోజూ తింటే డయాబెటిస్ తో సహా వందల రోగాలకు చెక్!

తమలపాకులు.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే బోలెడన్ని ఔషధ గుణాలు ఉన్న తమలపాకులు మన ఆరోగ్యం పైన మిరాకిల్స్ చేస్తాయి అని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. లెక్కకు మిక్కిలి అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టి మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే అద్భుతమైన ఔషధంగా తమలపాకులను చెప్పవచ్చు. అనేక అనారోగ్య సమస్యలకు సహజసిద్ధమైన వైద్యమైన తమలపాకులలో మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచే ఎన్నో సుగుణాలు ఉన్నాయి. తమలపాకులలో గొప్ప ఔషధ గుణాలు తమలపాకుల్లో టానిన్లు, ఆల్కలాయిడ్ లు, ప్రోటీన్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. దీంతో తమలపాకులు మన శరీరంలో వాపులను, నొప్పులను తగ్గిస్తాయి. తమలపాకుల రసాన్ని మనం తీసుకుంటే అది మన మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణ సంబంధిత సమస్యలకు చక్కని పరిష్కారంగా కనిపిస్తుంది. శరీరంలో చిన్న చిన్న గాయాలకు తమలపాకు రసం రాసిన మంచి ఫలితం ఉంటుంది. హిట్ కొట్టామనే ఆనందం నాగ చైతన్యకు ఒక్కరోజు కూడా మిగల్లేదే..! తమలపాకులతో డయాబెటిస్ నియంత్రణ తమలపాకులు నోటి శుభ్రతను కాపాడతాయి. బ్యాక్టీరియాను అరికట్టి చిగుళ్ళు మరియు పళ్ళ ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. తమలపాకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతోపాటు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. డయాబెటిస్ పేషెంట్లకు తమలపాకులు ఓ గొప్ప వరంగా చెప్పవచ్చు. ఇక ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులతో బాధపడే వారికి ఆ నొప్పుల నుంచి తమలపాకులు ఉపశమనం కలిగిస్తాయి. సహజ యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్న తమలపాకులు ఆ పనిని చేస్తాయి. తమలపాకులతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు కూడా తమలపాకులు మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి రక్తప్రసరణ మెరుగ్గా జరిగేలా చేసి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. తమలపాకులు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. కాలేయం ఆరోగ్యాన్ని కాపాడతాయి. అల్సర్లు రాకుండా చేస్తాయి. తమలపాకుల్లో ఉండే అంటీ ఆక్సిడెంట్ల కారణంగా క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. తమలపాకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ లక్షణాలు కారణంగా వివిధ ఇన్ఫెక్షన్ల బారి నుంచి తమలపాకులు మనల్ని కాపాడతాయి.




# బన్నీ నమ్మకాన్ని నిలబెట్టిన దేవీ రాక్ స్టార్ దేవీ



రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ గత కొన్నేళ్లుగా టాలీవుడ్ లో స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ గా కొనసాగుతున్నాడు. కానీ గత కొంతకాలంగా దేవీ నుంచి తన రేంజ్ మ్యూజిక్ రావం లేదనే మాట చాలా గట్టిగా వినిపిస్తుంది. ఒకప్పుడు దేవీ శ్రీ ప్రసాద్ ఒక సినిమాకు పని చేస్తున్నాడంటే కచ్ఛితంగా ఆ సినిమా మ్యూజికల్ హిట్ అనే టాక్ వినిపించేది. కొన్నేళ్లుగా ఆ మాట పెద్దగా వినిపించడం లేదు. ఈ మధ్య అయితే దేవీపై, తన మ్యూజిక్ పై నెగిటివిటీ బాగా పెరిగింది. దానికి తోడు తానెప్పుడు సినిమా చేసినా దేవీతో తప్ప వేరే వారితో ముందుకెళ్లని సుకుమార్ సైతం పుష్ప2 బీజీఎం కోసం వేరే మ్యూజిక్ డైరెక్టర్ వంక చూడటంతో దేవీ స్టామినా తగ్గిందని అందరూ అనుకున్నారు. టైమ్ లో దేవీ శ్రీ ప్రసాద్ నుంచి తండేల్ సినిమా వచ్చింది. ఈ సినిమాకు దేవీ శ్రీ ప్రసాద్ ఇచ్చిన ట్యూన్స్ ఆడియన్స్ కు తెగ నచ్చేశాయి. బుజ్జితల్లి పాటతో మొదలై, నమో నమః, హైలెస్సా సాంగ్స్ ఏ రేంజ్ లో హిట్ అయ్యాయో చూశాం. తన ట్యూన్స్ తో తండేల్ ను మంచి మ్యూజికల్ ఆల్బమ్ గా నిలబెట్టాడు దేవీ శ్రీ ప్రసాద్. ఇప్పుడు తండేల్ రిలీజయ్యాక థియేటర్లలో కూడా దేవీ శ్రీ తన మ్యూజిక్ తో ఆడియన్స్ ను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లాడని టాక్ వినిపిస్తుంది. దేవీ తన బీజీఎంతో ప్రతీ సీన్‌కు థియేటర్లలో విజిల్స్ వేయిస్తున్నాడట. ఇంకా చెప్పాలంటే తండేల్ కు దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బీజీఎం పెద్ద ఎస్సెట్. మంచి ప్రేమ కథ అయిన తండేల్ ను దేవీ తన మ్యూజిక్ తో తర్వాతి స్థాయికి తీసుకెళ్లాడని అందరూ దేవీని ప్రశంసిస్తున్నారు.అయితే మొదట తండేల్ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ గా ఎవరిని తీసుకోవాలా అనుకుంటున్న టైమ్ లో పుష్ప2తో బిజీగా ఉన్నాడని దేవీశ్రీని వద్దనుకున్నానని, కానీ బన్నీ మాత్రం ఈ మూవీకి దేవీ శ్రీ ప్రసాదే కరెక్ట్ అని తండేల్ బాధ్యతను దేవీకి అప్పగించేలా చేశాడని అల్లు అరవింద్ ఆల్రెడీ చెప్పాడు. తండేల్ రిలీజయ్యాక థియేటర్లలో రెస్పాన్స్ చూసి బన్నీ నమ్మకాన్ని దేవీ నిలబెట్టుకున్నాడని అల్లు ఫ్యాన్స్ కామెంట్ చేస్తూ దేవీని తెగ పొగిడేస్తున్నారు. మొత్తానికి తండేల్ తో దేవీ చాలా స్ట్రాంగ్ కంబ్యాక్ ఇచ్చాడనే చెప్పుకోవాలి.

# నాగ చైతన్యకి నటన రాదా? ఆ ప్రశ్నకు చైతూ సమర్థమైన సమాధానం



అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన తండేల్ మూవీ గ్రాండ్ లెవెల్లో విడుదలైంది. ఇప్పటికే ప్రమోషన్ల ద్వారా మంచి బజ్ ఏర్పడింది. ట్రైలర్, సాంగ్స్ కు మంచి రెస్పాన్స్ రావడంతో, సినిమా మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రేమ కథ నేపథ్యంలో సాగే ఈ సినిమా కథ కొత్తగా ఉంటుందనే టాక్ ఇప్పటికే ఫిలిం సర్కిల్స్‌లో వినిపిస్తోంది. బాక్సాఫీస్ దగ్గర నాగ చైతన్య కెరీర్‌లోనే భారీ ఓపెనింగ్స్ రాబట్టే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఆర్సీ16 కోసం బుచ్చిబాబు అంతలా ఏం ప్లాన్ చేశాడో మరి ఇక నాగ చైతన్య గత కొంతకాలంగా భిన్నమైన కథలను ఎంచుకుంటూ ముందుకెళ్తున్నారు. రొటీన్ ప్రేమకథల నుంచి బయటకు వచ్చి, డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ప్రయోగాలు చేస్తున్నారు. లవ్ స్టోరీ, మజిలీ వంటి చిత్రాలతో తనను ఒక రొమాంటిక్ హీరోగా నిరూపించుకోగా, సవ్యసాచి, కస్టడీ వంటి యాక్షన్ మూవీల్లో కూడా కొత్తదనాన్ని చూపించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో, తండేల్ చిత్రంలో మత్స్యకారుడి పాత్రలో కనిపించి మరోసారి వైవిధ్యమైన పాత్రను ఎంచుకున్నారు. ఇంటర్వ్యూలో భాగంగా, ఓ నెటిజన్ నాగ చైతన్యకు ఆసక్తికరమైన ప్రశ్న వేశారు. "నాగ చైతన్య అసలు నటన ఎప్పుడు నేర్చుకుంటారు?" అనే చురుకైన ప్రశ్నను సాయి పల్లవి చదివి వినిపించారు. ప్రశ్న కొంచెం వ్యంగ్యంగా ఉన్నా, చైతన్య మాత్రం అందుకు ఎంతో సమర్థవంతంగా, ఎలాంటి కోపం లేకుండా స్పందించారు. "నిజానికి, నటన అనేది నిరంతర ప్రాసెస్. ఇది ఎప్పటికీ పూర్తయ్యే ఒక శిక్షణా ప్రయాణం. నేను ఇప్పటివరకు నటన పూర్తిగా నేర్చుకున్నానని అనుకోవడం లేదుగానీ, ప్రతిరోజూ ఏదో ఒక కొత్త విషయం తెలుసుకుంటూనే ఉన్నాను. ఒక నటుడు ఎదగడం ఆపేస్తే, ఆ తర్వాతి దశలో ఎదగడానికి అవకాశం ఉండదు. కాబట్టి, నేర్చుకోవడం అనే ప్రక్రియ జీవితాంతం కొనసాగుతుంది. నేను కూడా నిత్యం కొత్తగా నేర్చుకుంటూ నా నటనను మెరుగుపరుచుకునే ప్రయత్నం చేస్తున్నాను" అని చైతన్య సమాధానమిచ్చారు. ప్రశ్నకు ఏమాత్రం తడబడకుండా, అజాగ్రత్తగా మాట్లాడకుండా నాగ చైతన్య సమాధానం ఇవ్వడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇలాంటి ప్రశ్నలకు కొందరు ఇబ్బంది పడతారు కానీ, చైతన్య తన పరిణతిని ప్రదర్శిస్తూ చాలా గ్రేస్‌ఫుల్‌గా స్పందించారు. ఆయన సమాధానం నెటిజన్లను ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో చైతన్య ఇచ్చిన సమాధానం వైరల్ అవుతోంది. "ఇది నిజమైన ఆత్మవిశ్వాసం," "ఎంత పొదుపుగా సమాధానం ఇచ్చారో చూడండి'' అంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.ఇక తండేల్ నాగ చైతన్య కెరీర్‌లోనే బిగ్గెస్ట్ రిలీజ్ కావడం విశేషం. పాన్ ఇండియా లెవెల్లో భారీ స్క్రీన్ కౌంట్‌లో విడుదలై, మంచి ఓపెనింగ్స్ అందుకునేలా కనిపిస్తోంది. తొలి రోజు బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు నమోదు చేసే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు తక్కువ స్కోప్ ఉన్న కథలను ఎంచుకున్న చైతన్య, తండేల్ సినిమాతో భారీ ప్రేక్షకాదరణను అందుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఈ సినిమా హిట్ అయితే, ఆయన కెరీర్ కొత్త మలుపు తీసుకునే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి.

# బన్నీ మార్కెట్.. పదేళ్ల కష్టం!

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్.. రీసెంట్ గా పుష్ప 2: ది రూల్ మూవీతో మరో బ్లాక్ బస్టర్ హిట్ ను తన ఖాతాలో వేసుకున్న విషయం తెలిసిందే. జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వం వహించిన ఆ సినిమా.. భారీ విజయం సాధించింది. బాక్సాఫీస్ వద్ద ఓ రేంజ్ లో వసూళ్లను రాబట్టి.. అనేక రికార్డులు బ్రేక్ చేసింది. . బాలీవుడ్ లో హైయెస్ట్ వసూళ్లను రాబట్టిన ఇండియన్ మూవీగా నిలిచింది. అంతే కాదు.. పుష్ప 2తో అల్లు అర్జున్ కు బీటౌన్ లో మంచి ఫ్యాన్ బేస్ తో పాటు క్రేజ్ కూడా పెరిగింది. ఇప్పుడు హిందీలో బన్నీ స్ట్రైట్ సినిమా చేయనున్నారని ప్రచారం జరుగుతోంది.అల్లు అర్జున్ హిందీ మార్కెట్ భారీగా పెరిగిపోయింది. దాని వెనుక ఆయన పదేళ్ల కష్టం ఉందట! ఆ విషయాన్ని నిర్మాత బన్నీ వాసు.. రీసెంట్ గా తెలిపారు. దాదాపు 10-15 సంవత్సరాలుగా అల్లు అర్జున్ తన చిత్రాలను హిందీలో విడుదల చేస్తున్నారని.. అది కూడా పరిస్థితులతో సంబంధం లేకుండా అని చెప్పారు. చిన్నగా విడుదలైనా, లేదా తక్కువ హిందీ థియేటర్లలో వసూళ్లు వచ్చినా, టికెట్ రేట్లు తక్కువ ఉన్నా.. ఏమైనా ఎప్పుడైనా తన చిత్రాలను హిందీ బెల్ట్ లో విడుదల చేయాలని పట్టుబట్టేవారని బన్నీ వాసు తెలిపారు. అలా మూవీ రిజల్ట్ తో సంబంధం లేకుండా.. అల్లు అర్జున్ నార్త్ లో ఫేమస్ అవ్వాలని కోరుకున్నట్లు చెప్పారు.పుష్పతో దశాబ్దం తర్వాత ఇది చివరికి ఫలించిందని పేర్కొన్నారు. ముందు చిత్రాల కన్నా ఇప్పుడు ఆయనను



ఆదిరిస్తున్న తీరు వేరే లెవెల్ అని తెలిపారు. ప్రస్తుతం ఆయన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీంతో బన్నీ ఫ్యాన్స్ స్పందిస్తున్నారు. కష్టానికి తగ్గ ప్రతిఫలాన్ని తమ హీరో అందుకున్నారని చెబుతున్నారు. అయితే ఇప్పుడు అంతా పాన్ ఇండియా ట్రెండ్ నడుస్తున్న విషయం తెలిసిందే. చాలా మంది హీరోలు తమ సినిమాలను నార్త్ లో కూడా రిలీజ్ చేస్తున్నారు. అక్కడ కూడా అలరించాలని చూస్తున్నారు. కానీ బన్నీ మాత్రం చాలా ఏళ్ల క్రితం నుంచే బీ టౌన్ లో తన చిత్రాలను విడుదల చేస్తున్నారు. ఇప్పుడు పదేళ్ల తర్వాత పుష్పతో తన మార్కెట్ ను అక్కడ వేరే లెవెల్ లో పెంచుకున్నారు. ఫ్యూచర్ లో ఇంకా విస్తరించాలని ప్లాన్ చేస్తున్నారేమో చూడాలి,.



# ఇద్దరి ప్రేమలో సిద్దు జొన్నలగడ్డ..

స్టార్ బోయ్ సిద్దు జొన్నలగడ్డ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ సర్ ప్రైజ్ వచ్చేసింది. నీరజ కోన దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ రొమాంటిక్ ఎంటర్టైనర్ తెలుసు కదా నుంచి కొత్త పోస్టర్ విడుదలైంది. ఈ పోస్టర్ ను చూస్తుంటే ప్రేక్షకులను ఒక అందమైన ప్రేమ కథలోకి తీసుకెళ్లేలా ఉంది. ఇందులో సిద్దు మరింత స్టైలిష్‌గా, స్మార్ట్‌గా కనిపిస్తుండటం అభిమానులను అట్రాక్ట్ చేస్తోంది. ఈ సినిమాలో లవ్ ట్రయాంగిల్ అంశం కీలకంగా మారనుందని పోస్టర్‌తో అర్థమవుతోంది. పోస్టర్ పై భాగంలో సిద్దు, శ్రీనిధి శెట్టి మధ్య ఉన్న రొమాంటిక్ కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది. మరోవైపు, రాశీ ఖన్నా ముద్దిచ్చే సన్నివేశం ముద్దుగా అనిపిస్తోంది. ఈ రెండు లుక్స్ కూడా సినిమాలో కథ ఎలా ఉండబోతోందో గట్టి క్లారిటీ ఇస్తున్నాయి. సిద్దు లవ్ లైఫ్‌లో ఏం జరుగుతుందనే అంశంపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. అంతలా ఏం ప్లాన్ చేశాడో మరి ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. సంగీతం తమన్ అందించగా, జ్ఞాన శేఖర్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సినిమా నిర్మాణ కార్యక్రమాలు చివరి దశకు చేరుకున్నాయి. పోస్టర్ రిలీజుతో పాటు త్వరలోనే చిత్రబృందం థియేట్రికల్ రిలీజ్ డేట్ ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. సిద్దు గతంలో 'డీజే టిల్లు'తో భారీ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే జోరును కొనసాగిస్తూ రొమాంటిక్ ఎంటర్టైనర్‌లో అలరించేందుకు సిద్ధమయ్యాడు. శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా ఇద్దరు హీరోయిన్‌లు కావడంతో సినిమాపై భారీ హైప్ ఏర్పడింది. వీరి మధ్య ఎలాంటి ప్రేమ కథ నడుస్తుందనే అంశం సినిమాకు ప్రధాన ఆకర్షణగా మారనుంది.కారణమిదే! ఈ సినిమాలో వైవా హర్ష కీలక పాత్రలో కనిపించనుండటంతో మరింత ఫన్ యాంగిల్ కూడా ఉండబోతోందని ఊహించవచ్చు. పాటలు, సినిమాటోగ్రఫీ హైలైట్‌గా నిలవనున్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. త్వరలోనే ప్రమోషన్ కార్యక్రమాలు ప్రారంభించి సినిమాపై మరింత క్రేజ్ తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. సిద్దు కెరీర్‌కు ఈ సినిమా మరో టర్నింగ్ పాయింట్ అవుతుందా, ఆయన స్టైల్, స్క్రీన్ ప్రెజెన్స్ మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంటాయా? అన్నది తెలియాలంటే విడుదల వరకు వేచి చూడాలి. అతి త్వరలోనే 'తెలుసు కదా' ప్రేక్షకుల ముందుకు రానుంది.



# వరుస సెలవులు.. భారీగా పెరిగిన రద్దీ!

నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. రెండవ శనివారం, ఆదివారం వరుస సెలవులు రావడంతో దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. క్షేత్రం మొత్తం భక్తజనంతో సందడి వాతావరణం నెలకొంది. వేకువజామున నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు.స్వామి అమ్మవార్ల దర్శనానికి ప్రస్తుతం సుమారు 6 గంటల సమయం పడుతోంది. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శని, ఆది, సోమవారాల్లో ఆర్జిత అభిషేకాలు, కుంకుమార్చనలను తాత్కాలికంగా నిలిపివేశారు. భక్తులు ఎక్కువగా ఉండటంతో అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఇస్తున్నారు. ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

### కరుంగలి మాల వేసుకుంటే ఏమౌతుంది? పవన్, ధనుష్, శివ కార్తికేయన్ కూడా ధరించారు..




శ్రీశైలం మహా క్షేత్రంలోని పాలధార పంచదార సమీపంలో గల దుకాణాల్లో దొరుకు కరుంగలి మాల విశిష్టత. ఈ కరుంగలీమాల కేరళలోని శంభో మురుగన్ ఆలయంలో అభిషేకం జరిపించి శ్రీశైలం తీసుకొస్తారు. ఇది కేవలం కేరళలో మాత్రమే దొరుకుతుంది. దీన్ని ధరించడం ద్వారా నెగిటివ్ ఎనర్జీ అంతా తొలగిపోతుందని చెబుతారు. ఇంకా ఆయుష్షు వృద్ధికి, ధనపరంగా ధనికులుగా ఉండడానికి, గుండె ఆరోగ్యంగా కూడా ఉ ంటుందని విశ్వసిస్తారు. అంతేకాకుండా వాహన గండాలు, వాహన దోషాలు తొలగిపోతాయని కూడా చెబుతారు. శత్రుదోష వినాశనం అని కూడా దీన్ని పిలుస్తారు.ఈ మాలలో 108 పూసలు కలిగి ఉంటుంది. ఈ మాల ధరించి ఏ పనిలో అయినా విజయం వరిస్తుంది. పిల్లల చదువులు, విదేశీ చదువులు, ఆరోగ్యం, వృత్తి, కళలలో కలుగుతుంది. చాలామంది సెలబ్రిటీలు అయినా పవన్ కళ్యాణ్, ధనుష్, శివ కార్తికేయన్ కూడా ఈ మాల ధరించి కరుంగలి మాలని విశ్వసిస్తారని చెబుతున్నారు. కరుంగలి మాల అనేది కరుంగాలి చెక్క (ఇఎనీనిఎ చినీనీట)తో తయారు చేసిన మాల. ఇది ముఖ్యంగా ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాల కోసం ఉ పయోగిస్తారు. .

# సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం(విజయ సారథి):దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా శనివారం డా. రమేష్ వారి బృందం, విజయనగరం వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం నిర్వహించబడుతోంది.ఈ కార్యక్రమములో మహాగణపతిం, మూషికవాహన, శివాష్టకం, శివతాండవం తదితర గీతాలకు డి. పద్మిని, వి. తారక రామారావు, వై. ఎస్. నవ్య, ఎ. యామిని, పి. సాహితీ, పి. తేజస్విని, ఆర్. నిత్యశ్రీ, జి. హిమవర్షిణి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ ??? పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# ఫిబ్రవరి 9న స్వర్ణరథోత్సవం

శ్రీశైలం(విజయ సారథి):దేవస్థానం వైదిక కమిటీ వారి సూచన మేరకు ప్రతీమాసములో వచ్చే ఆరుద్రా నక్షత్రం రోజున శ్రీస్వామిఅమ్మవార్ల స్వర్ణరథోత్సవం నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. లోకకల్యాణార్థం ప్రతీమాసం ఈ స్వర్ణరథోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది. ఆదివారం ఆరుద్రానక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం ఈ స్వర్ణ రథోత్సవం జరిపించబడుతుంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి బయలువీరభద్రస్వామి ఆలయం వరకు ఈ స్వర్ణరథోత్సవం జరుగునున్నదిఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని ముందుగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించ బడుతాయి. అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడుతుంది.కావున భక్తులందరు కూడా ఈ స్వర్ణరథోత్సవంలో పాల్గొని తరించగలరని కోరుచున్నాము.

# ఒప్పంద ఉద్యోగిపై చర్యలు

శ్రీశైలం(విజయ సారథి):దేవస్థానంలో సహాయ ఇంజనీరుగా ఒప్పంద పద్ధతిపై విధులు నిర్వహిస్తున్న వి. రాజేశ్వరరావు గత శుక్రవారం శ్రీశైలంలో తన నివాస గృహంలో శ్రీ ఎం. ఎ. రజాక్ అనే స్థానికుడితో కలిసి మద్యం సేవిస్తున్నట్లుగాను, సదరు సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు వారిరువురిని పోలీస్ స్టేషన్ తరలించి, స్టేషన్కు బెయిల్ మంజూరు చేసినట్లుగాను దేవస్థానం దృష్టికి వచ్చినది.కాగా దేవదాయచట్టం 30/1987 అనుసరించి క్షేత్రపరిధిలో పొగత్రాగడం, మద్యపానం, మాంసాహారాన్ని భుజించడం పూర్తిగా నిషేధించడం జరిగింది. ఈ విషయమై క్షేత్రపరిధిలో పలుచోట్ల సూచికబోర్డులు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.కానీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన శ్రీ వి. రాజేశ్వరరావు, సహాయ ఇంజనీరు వారిని విధుల నుంచి నిలుపుదల చేయడం జరిగింది.అదేవిధంగా సదరు మద్యం సేవించిన వ్యక్తులు ఇరువురిపైనా కూడా చట్టపరంగా కేసు నమోదు చేసి తగు దర్యాప్తు జరిపించవలసినదిగా దేవస్థాన భద్రతా విభాగం ద్వారా స్టేషన్ హౌస్ ఆఫీసర్, శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ వారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భముగా తెలియజేయునది ఏమనగా శ్రీశైలక్షేత్రపరిధిలో మద్యం సేవించుట, పొగత్రాగుట, జూదమాడుట, మత్తుపదార్థాలను సరఫరా చేయుట, విక్రయించుట, సేవించుట మొదలైనవి నిషేధము మరియు నిషిద్ధము.ఇందుకు భిన్నముగా వ్యవహరించిన సిబ్బంది అయినా, మరే ఇతర వ్యక్తులు అయినా చట్ట ప్రకారంగా తగు చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించడమైనది.

# రోడ్లను పూర్తి నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేపట్టాలి



కాకినాడ (విజయ సారథి):రోడ్లను పూర్తి నాణ్యత ప్రమాణా లు పాటించాలని జగ్గంపేట పంచాయతీ రాజ్ డిఇ ఉమాశంకర్ అన్నారు. శనివారం కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలంలోని ఉపాధి హామీ నిధులనుండి వివిధ గ్రామాల్లో చేపట్టిన పల్లె పండుగ సిమెంట్ రోడ్లు మరియు 75 లక్షల రూపాయలు తో చేపట్టిన వీరవరం నుండి భూపాలపట్నం గ్రామం వరకు ఉన్న లింక్ రోడ్డు తారు రోడ్డు వేసేందుకు చదును చేసే పనులను భూపాలపట్నం సర్పంచ్ వీరం రెడ్డి కాశి బాబు పంచాయతీరాజ్ డిఇ ఉమా శంకర్ పరిశీలించారు. సుమారు మూడు కిలోమీటర్ల పరిధి నిర్మితమవుతున్న తారు రోడ్డు విశాలంగా ఉండేందుకు నిర్మాణం చేపట్టాలని ఆశించారు. అలాగే రెండో విడతలో మంజూరైన ఎస్. తిమ్మాపురం, ఎస్సార్ పాలెం, తామరాడ, రామచంద్రాపురం, వీరవరం, ముక్కొల్లు తదితర గ్రామాల్లో పల్లె పండుగ సందర్భంగా మంజూరు అయిన సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని పరిశీలించి క్వాలిటీలో రాజీ పడే ప్రసక్తి లేదని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంచుమర్తి రాఘవ, నామ సానితాసు, ముంగర్లయ, నారాయణ రావు బొజ్జపు శ్రీను ఎంపీటీసీ గోవిందు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వలసదారులను వెనక్కి పంపితే తప్పా..?

## ట్రంప్ తీరుతో మోడీని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్

## విదేశాంగ విధానం తెలియని కాంగ్రెస్ నేతలు

వాషింగ్టన్,ఫిబ్రవరి8(: అమెరికాలో అక్రమంగా తిష్టవేసిన వివిధ దేశాల వారిని గుర్తించి వెనక్కి పంపించే విషయంలో అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న చర్యలపై విమర్శలు రావడం సహజం. వీరంతా వీసా తీసుకుని అక్కడ తిష్టవేసిన వారు కాదు. మెక్సికో నుంచి నదులు, పర్వతాలు దాటి అక్రమంగా చేరినవారు మాత్రమే. ఇలాంటివారికి ఆ దేశం ఎందుకు గుర్తిస్తుందన్నదే ప్రశ్న. మనదేశంలో అయితే రోహింగ్యాలు, లేదా బంగ్లాదేశీలు చేరితే మనం ఊరుకుంటాం . కానీ ఇతరదేశాలు ఊరుకోవని గుర్తించాలి. అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించ డానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్న తీరును అభినందించాల్సిందే. అక్రమంగా తిష్టవేసిన వారు ఏదేశం వారైన వెళ్లగొట్టినప్పుడు వెళ్లకతప్పదు. దీనిని కూడా కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది. అమానుషమని గొంతు చించుకుంటోంది. మన విదేశాంగ విధానమేంటని ప్రశ్నిస్తోంది. ప్లకార్డులు పట్టుకుని పార్మలెంట్ ముందు గగ్గోలు పెడుతోంది. అమెరికా నుంచి అక్రమంగా గెంటేసి వారి జాబితాలో భారత్‌తో పాటు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారు కూడా ఉన్నారు. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానంలో తొలుత 104 మందిని అమృత్‌సర్‌కు పంపించారు. మరో 418మందిని గుర్తించి పట్టుకున్నట్లు కూడా అమెరికా మన విదేశాంగాశాఖకు తెలిపింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు గుర్తించారు. వీరంతా మెక్సికో ద్వారా అక్రమంగా తమ దేశంలో ప్రవేశించారని, వీరివద్ద ఎలాంటి పత్రాలు లేవని తెలుసుకున్నారు. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ సారథ్యంలో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలించారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తిప్పి పంపించారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. చొరబాట్ల ద్వారా అక్రమంగా మరో దేశంలో ఉంటున్న వారికి చట్టబద్ధత అనేది ఉండదు. ఈ విషయం తెలిసీ కాంగ్రెస్ రాజకీయం చేయడం, విమర్శలు చేయడం కేవలం రాజకీయ ఎజెండా తప్ప మరోటి కాదు.

# ఆమ్ ఆద్మీ..అమీర్ బన్‌గయే

## కేజ్రీవాల్ తీరుతో జనంలో గుస్సా

## అందుకే ఆప్ ఘోరంగా ఓటమిపాలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:అరవింద్ కేజీవ్రాల్.. దేశ రాజకీయాల్లో ఈ పేరు ఒక సంచలనంగా దూసుకుని వచ్చారు. అవినీతికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయవాది అన్నా హజారే చేసిన దీక్షతో ఒక్కసారిగా క్రేజ్ సంపాదించారు. మధ్యతరగతికి ప్రతిబింబంగా అందరి దృష్టిని ఆకర్షించిన ఆయన.. అన్నా హజారే ఉద్యమంతో ఎదిగి ఆ తర్వాత ఆప్‌ను నెలకొల్పి ఢిల్లీ గద్దెనెక్కారు. కామన్ మ్యాన్ ప్రోత్సాహంతో సింహాసనాన్ని అధిష్టించిన కేజీవ్రాల్.. ఇప్పుడు వాళ్లు కొట్టిన దెబ్బకు తల్లడిల్లుతున్నారు. తాజా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఈ మాజీ సీఎం దారుణ ఓటమిని మూటగట్టుకున్నారు. ఢిల్లీలో మధ్యతరగతి ప్రజలు ఎక్కువ. దేశం నలుమూలల నుంచి వచ్చిన మిడిల్ క్లాస్ జనాల్లో చైతన్యం కూడా ఎక్కువే. అందుకే మార్పుకు శ్రీకారం చుడతారు, తమ జీవితాలు మారుస్తారనే నమ్మకంతో కేజీవ్రాల్ నేతృత్వంలోని ఆప్‌కు మద్దతుగా నిలిచారు. కానీ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో ఆప్ జాతీయ కన్వీనర్ పూర్తిగా విఫలమయ్యారు. అవినీతిని నిర్మూలిస్తారని అనుకుంటే అదే ఆరోపణలతో పరువు పోగొట్టు కున్నారు. లిక్కర్ స్కామ్‌తో ఏకంగా జైలుకు వెళ్లొచ్చారు. కేజీవ్రాల్‌తో పాటు ఆప్ ముఖ్య నేతలు మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్ కూడా కటకటాల పాలయ్యారు. దీనికి తోడు ఢిల్లీ సీఎం అధికార నివాసానికి సుమారుగా రూ.33 కోట్ల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్లు కాగ్ నివేదికలో తేలింది. ఇవన్నీ చూసిన ప్రజలు తట్టుకోలేకపోయారు. మార్పు తీసుకొస్తారని భావిస్తే ఢిల్లీని మరింత అగాథంలోకి కేజీవ్రాల్ నెట్టేశారనే భావన ప్రజల్లో పెరిగిపోయింది. అవినీతిని అంతమొందిస్తాడని భావిస్తే అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోవడం, జైలు పాలవడం, గెలుపు కోసం సాధ్యం కాని అడ్డగోలు హామీలు ఇవ్వడం, విశ్వసనీయత కోల్పోవడం, లెఫ్టినెంట్ గవర్నర్‌తో వరుస వివాదాలు, యమునా నది ప్రక్షాళన చేయకపోవడం, వాతావరణ కాలుష్యం పెరగడం లాంటివన్నీ కేజీవ్రాల్ మీద ప్రజల్లో వ్యతిరేకత పెరిగేలా చేశాయి. దీంతో ఇన్నాళ్లూ ఆప్‌కు సపోర్ట్‌గా ఉన్న మధ్యతరగతి ప్రజలు ఒక్కసారిగా రివర్స్ అయ్యారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు తెలిపారు. అందుకే ఆ పార్టీ 27 ఏళ్ల తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. కేజీవ్రాల్‌తో సహా జైలుకు వెళ్లొచ్చిన ఆప్ నేతలను మధ్యతరగతి ప్రజలు ఓడించారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఢిల్లీ జనాభాలో 40 శాతం ఉన్న మిడిల్ క్లాస్ ప్రజలు కొట్టిన దెబ్బ నుంచి కేజీవ్రాల్ కోలుకోవడం అసాధ్యమనే కామెంట్స్ వస్తున్నాయి.

# ఆప్ ఓటమి స్వయంకృతమన్న ఆమ్ ఆద్మీ

## కేజ్రీవాల్‌అ వినీతే కొంపముంచిందన్న హజారే

ముంబయి,ఫిబ్రవరి8: ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై అన్నా హజారే స్పందించారు. అధికార దాహంతోనే మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ హారే ఓడిపోయారని ధ్వజమెత్తారు. కేజీవ్రాల్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. లిక్కర్ స్కామ్‌తో కేజీవ్రాల్ అప్రతిష్ఠపాలయ్యారని, అందుకే ఆప్ ను ప్రజలు ఓడించారరని దుయ్యబట్టారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి దూసుకుపోతోంది. ఇప్పటివరకు జరిగిన ఓట్ల లెక్కింపులో బిజెపి మ్యాజిక్ ఫిగర్ 36 దాటింది. ప్రస్తుతం బిజెపి 46స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా అధికార పార్టీ ఆప్ 24 సీట్లలో ముందంజలో ఉంది. కేజ్రీవాల్‌తో పాటు సిఎం అతిషి కూడా ఓటమి చెందారు. ఈ క్రమంలో సామాజిక కార్యకర్త అన్నా హజారే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమిపై స్పందించారు. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తికి మంచి క్యారెక్టర్ ఉండాలని, మంచి ఆలోచనపరులనే ప్రజలు ఎన్నుకుంటారంటూ మాజీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ పార్టీ ఓటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పటినుంచో ఎన్నికల విషయంపై కేజీవ్రాల్ ను హెచ్చరించినా, వాటిని పెడచెవిన పెట్టారని.. దాని ఫలితమే ఇదన్నారు అన్నా హజారే. ఎన్నికల్లో పోటీ చేయడంపై పలుమార్లు హెచ్చరించాను. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థికి మంచి వ్యక్తిత్వంతో పాటు, మంచి ఆలోచనలు ఉండాలని నేను భావిస్తాను. వ్యక్తికి సంబంధించిన క్లీన్ ఇమేజ్ ఉండాలి. లేకపోతే ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆప్ నేతలు అవినీతి ఆరోపణల్లో చిక్కుకుని జైలుకు వెళ్లారు. ఇలాంటివి ఉండకూడదని చాలా కాలం నుంచి చెబుతున్నాను. ఆప్ నేతలు లిక్కర్ స్కామ్, అనివీతి ఆరోపణలలో చిక్కుకున్నారు. వాటి ఫలితంగా అరవింద్ కేజీవ్రాల్ ఇమేజ్ దెబ్బతింది. అందువల్లే ఆప్ నేతలకు, కేజీవ్రాల్‌కు ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ప్రజలకు సేవ చేయడం భగవంతుడికి సేవచేయడమేనని, అలాంటి భావన లేకుంటే ఏ పార్టీ కూడా రాణించదని అన్నారు.

# ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

## బిజెపికి అభినందనలు తెలిపిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపికే పట్టం కట్టారు. 47 సీట్లలో బిజెపి ముందంజలో ఉంది. దీంతో బిజెపికి గెలుపు ఖరారు కానుందనే సంకేతం కనిపిస్తోంది. మరోవైపు ఆప్ 23 సీట్లలో ఆధిక్యంలో ఉ ంది. ఈ నేపథ్యంలో ఆప్ చీఫ్ అరవింద్ కేజీవ్రాల్ ప్రజా తీర్పును అంగీకరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి రానున్న బిజెపికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ పార్టీకి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన వీడియో సందేశమిచ్చారు. 'ఈ ఎన్నికల్లో ప్రజాతీర్పును మేము వినమ్రంగా అంగీకరిస్తున్నాం. ఈ సందర్బంగా అధికారంలోకి రానున్న బిజెపికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఓటు వేసిన ప్రజలకు వారు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని నేను ఆశిస్తున్నాను. మేము అధికారంలో ఉన్న పదేళ్లలో ఆరోగ్యం, విద్య మౌలిక సదుపాయాల కల్పన రంగాల్లో ఎన్నో పనులు చేశాం. అయితే ఇప్పుడు నిర్మాణాత్మక ప్రతిపక్షంగానే కాకుండా ప్రజల్లోనే ఉంటూ వారికి సేవ చేస్తూనే ఉంటాం. మేము అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదు. ప్రజలకు సేవ చేసే మాధ్యమంగా భావించే రాజకీయాల్లోకి వచ్చాం' అని ఆయన పేర్కొన్నారు.

# ఆప్ ఓటమి వేళ...సచివాలయంలో ఫైళ్ల సీజ్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర ఓటమి ఖాయం కావడంతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయం నుంచి ఏ ఒక్క ఫైల్ బయటకు వెళ్లొద్దని.. అన్ని రికార్డ్స్ భద్రపరచాలని ఆదేశించారు. గత పదేళ్లుగా ఆప్ అవినీతిపై బీజేపీ ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే. బీజేపీ అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలో కాగ్ నివేదికలు ప్రవేశ పెడతామని ఇటీవల ప్రధాని మోడీ కూడా తెలిపారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి భారీ విజయం ఖాయమైంది. 70 అసెంబ్లీ స్థానాల్లో47 స్థానాల్లో కమలం పార్టీ దూసుకుపోతోంది. ఇక, కాంగ్రెస్ పార్టీ మూడోసారి కూడా జీరోకే పరిమితమైంది.

# కెకె సర్వే అట్టర్‌ప్లాప్

## ఢిల్లీ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:తెలుగు రాష్ట్రాల్లో పొలిటికల్ సర్వేల్లో అనూహ్యంగా దూసుకొచ్చిన కేకే సర్వే మరోమారు విఫలం అయ్యింది. ఓటరు నాడి పట్టుకోవడంలో తడబడింది. ఏపీ ఎన్నికల ఫలితాల తర్వాత అతను ఓ ట్రెండ్.. ఎవరూ ఊహించని విధంగా అతను చెప్పినట్లే వైసీపీ సీట్లు రావటం అనేది సంచలనంగా మారింది. ఆ తర్వాత నుంచి కేకే సర్వేపై అంచనాలు భారీగా పెరిగాయి. హర్యానా ఫలితాలు భిన్నంగా వచ్చినా.. మహారాష్ట్రలో మాత్రం అతని ఎగ్జిట్ పోల్ సర్వే నిజం అయ్యింది.

ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కేకే ఎగ్జిట్ పోల్ కు భిన్నంగా వచ్చాయి. రివర్స్ అయ్యాయి. ఎగ్జిట్ పోల్ లో ఆప్ పార్టీ 44 సీట్లు.. బీజేపీ 26 సీట్లలో విజయం సాధిస్తుందని చెప్పగా.. ఫలితాలు మాత్రం వేరుగా వచ్చాయి. బీజేపీ 48 స్థానాల్లో, ఆప్ 22 సీట్లలో గెలుపొందింది. కేకే ఎగ్జిట్ పోల్ సర్వేకు క్వయిట్ ఆపోజిట్ లో ఎన్నికల ఫలితాలు రావటం విశేషం.ఏడాది కాలంలో కేకే సర్వే ఫలితాలు రెండు రాష్ట్రాల్లో ఆయన చెప్పినట్లు జరిగితే.. మరో రెండు రాష్టాల్లో మాత్రం రివర్స్ అయ్యాయి. ఏపీ, మహారాష్ట్ర ఫలితాలు కేకే సర్వే నిజం అయితే.. హర్యానా, ఢిల్లీలో మాత్రం తప్పయ్యాయి. మొత్తానికి ఢిల్లీ ఫలితాలు మాత్రం కేకే సర్వేకు వ్యతిరేకంగా రావటం చర్చనీయాంశం అయ్యింది. కేకే సర్వే 50 శాతం మాత్రమే నిజం.. బొమ్మా బొరుసా అన్నట్లు ఉంటుందని కొందరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలి..!




కడప(విజయ సారథి):ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా.. అంకిత భావంతో అధికారులు ప్రజాప్రతినిధులు పని చేయాలని జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద పేర్కొన్నారు.శనివారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో.. జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి.. వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు, జెడ్పి సీఈవో ఓబులమ్మ, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు పి. రామసుబ్బా రెడ్డి, రామచంద్రా రెడ్డి, రమేష్ యాదవ్, బద్వేలు ఎమ్మెల్యే డా. సుధ, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, అన్నమయ్య జిల్లా డిఆర్వో , జెడ్పి డిప్యూటీ సీఈవో మైథిలీ, జెడ్పీటీసీలు, ఎంపిటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.×× వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా మంచి చేసేందుకే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు సంతృప్తి కరమైన కనీస, మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా సమస్యలు లేని జిల్లాగా తీర్చిద్దేందుకు జిల్లా యంత్రాంగం పారదర్శకంగా ముందుకు సాగుతోందన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పలనులకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల పెండింగ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతోందన్నారు. గతంలో చేపట్టి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న పనులను కుడా ప్రణాళిక ప్రకారం పూర్తిచేసేలా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పనిచేయాలన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను జిల్లా యంత్రాంగం పరిధిలో లేనివాటిని.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. సర్వసభ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలని... పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వైఎస్సార్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన జిల్లాగా నిలపాలన్న లక్ష్యంతో ముందుకు తీసుకెళుతున్నామన్నారు.×× సమావేశంలో తొలుత జెడ్పీ చైర్ పర్సన్ జేష్టాడి శారద మాట్లాడుతూ.. వైయస్సార్, అన్నమయ్య జిల్లాల్లోని అన్ని వర్గాలు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని, ఆ దిశగా చర్యలు చేపడతామన్నారు. జిల్లా ప్రజాపరిషత్ అధికార యంత్రాంగం, ప్రజా పరిషత్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళతామన్నారు. శాఖల వారీగా అన్ని రకాల అభివృద్ధి పథకాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్ని రకాల అభివృద్ధి కార్యాచరణ జరుగుతోందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, కార్యదీక్షతో, చిత్త శుద్ధితో పనిచేయాలని ఆమె కోరారు. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన ప్రతి అంశాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ×అంతకుముందు అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించగా.. పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలపై అధికారులు సమాధానాలిచ్చారు...రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా అందిస్తున్న విత్తనాలు.. బయటి మార్కెట్లో కన్నా.. అధిక రేట్లు ఉన్నాయని.. దీంతో రైతులకు ఆర్థికంగా భారం అవుతోందని.. రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పలువురు సభ్యులు సభా పూర్వకంగా తెలిపారు. పెన్షన్ల తొలగింపు, డిజేబుల్ పెన్షల కోసం నిర్వహించే సదరం టెస్టుల విషయంలో నిజమైన లబ్దిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కడప ఎంపీ అవినాష్ రెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకంటే.. బయట దళారులే అధిక ధరను చెల్లించి రైతులకు లాభదాయకంగా ధాన్యాన్ని పొలం వద్దకే వచ్చి కొనుగోలు చేస్తున్నారని.. ఎంపీ అవినాష్ రెడ్డి, పలువురు జెడ్పిటిసి సభ్యులు సభాముఖంగా తెలియజేశారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి... రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధరను పునర్ నిర్ణయించి.. ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బరు పేర్కొన్నారు. ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియను సరిగా చేయడం లేదంటూ.. రైతుల వివరాలు తప్పుగా నమోదు చేయడం జరిగిందని.. కావాలనే ఇలాంటి తప్పిదాలు చేయడం జరుగుతోందని, తప్పిదాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి సభాముఖంగా తెలియజేశారు.అలాగే.. వీరపునాయుని పల్లె మండలం గంగిరెడ్డి పల్లె గ్రామం ప్రభుత్వ వెబ్ ల్యాండ్ లో చూపడం లేదని రెవెన్యూ రికార్డుల్లో తమ ఊరిని చేర్చాలని జెడ్పిటిసి సభ్యులు కోరారు. అలాగే రైతులకు 9 గంటల పాటు అంతరాయం లేని విద్యుత్ సదుపాయాన్ని కల్పించాలని కోరారు. అలాగే.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం సూర్యఘర్ పథకం (ఇంటింటికీ సోలార్) ను గృహ అవసరాలకు కాకుండా వ్యవసాయానికి కూడా వర్తింపజేయాలని కోరారు. బ్రహ్మంగారి మఠం పిహెచ్ సిలో 24 గంటల పాటు రెండు షిఫ్టుల్లో ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని బి.మఠం జెడ్పిటిసి కోరగా.. ఇటీవల గుండెపోటు మరణాలు అధికామవుతున్న నేపథ్యంలో జిల్లా కేంద్రానికి 100 కి.మీ. దూరంలో ఉన్న పోరుమామిళ్ల సీహెచ్ సి లో ఒక కార్డియాలజీ వైద్యున్ని ఏర్పాటు చేయాలని పోరుమామిళ్ల జెడ్పిటిసి కోరారు. అంతేకాకుండా అన్ని గ్రామాల్లో ప్రజలకు గుండెపోటుపై అవగాహన కూడా కల్పించాలన్నారు. జిల్లాలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని... వెంటనే ఫిల్ చేసి ఈ విద్య సంవత్సరానికి 1వ తరగతిలో 100% ఉత్తీర్ణత ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. × జెడ్పి సర్వ సభ్య సమావేశ తీర్మానం..!జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టాలని, పీఎంజీఎస్ వై (ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన) కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా 500 కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో చేపట్టే రోడ్ల అనుసంధాన కార్యక్రమాన్ని 200 లకు పైగా జనాభా ఉన్న గ్రామాల్లో కూడా రోడ్లను వేయాలనే రెండు అంశాలకు సంబంధించి.. కోరిన సభ్యుల ప్రతిపాదనల మేరకు ప్రభుత్వానికి నివేదించి చర్యలు తీసుక్కవడం జరుగుతుందని సర్వసభ్య సమావేశం తీర్మానించడం జరిగింది.ఈ సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

### వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పి సర్వసభ్య సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద
### వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు అన్నమయ్య జిల్లా డిఆర్వో హాజరు
### అక్రమ మైనింగ్ అరికట్టాలని, పీఎంజిఎస్ వై సడలింపు పై సభ తీర్మానం




## ఈనెల 10 వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం...

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు(విజయ సారథి):ఈనెల 10 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారుజిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అన్నిరంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం

### ఎపి అవినాశ్ రెడ్డి ఘాటు విమర్శలు

వైఎస్ఆర్ కడప,ఫిబ్రవరి8: కూటమి ప్రభుత్వం అన్ని విధాలా విఫలం అవుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్ జిల్లా జెడ్పీ మీటింగ్ అనంతరం అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ' రైతులకు రూ.20 వేలు ఇస్తామన్నారు. ఇంతవరకు ఇచ్చింది లేదు. మా అధినేత వైఎస్ జగన్ 9 గంటల విద్యుత్ సరఫరా ఇస్తే దాన్ని 7 గంటలకు కుదించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదే జరిగితే రో÷-లడెక్కుతాం.రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. పంటల బీమా లేదు. కనీసం బీమా ప్రీమియం కూడా రైతులే కట్టుకోవాల్సి వస్తోంది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ దరఖాస్తులు వేలల్లో పెండింగులో ఉన్నాయి. వాటినీ మంజూరు చేయడం లేదు. గతంలో ఉన్న పథకాలూ అమలు చేయడం లేదు. గొప్పలు చెప్పుకున్న సూపర్ సిక్స్ అమలు అంతకన్నా లేదు. కానీ ఈ 9 నెలల్లో రూ.1.40 లక్షల కోట్లు అప్పు మాత్రం తెచ్చారు..ఎక్కడ ఖర్చు చేశారో తెలియదు. చంద్రబాబు అనుభవం ఉన్న ఆర్థిక వేత్త అని చెప్పుకుంటారు. ఆయన కచ్చితంగా సూపర్ సిక్స్ అమలు చేసి తీరాల్సిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే ఆనాడు హామీలు ఇచ్చారు కదా. హామీలు అమలు చేయాల్సిన బాధ్యత వారిదే. ఆనాడు అలవిగాని హామీలు ఇచ్చి..ఓటరు దేవుడా అంటూ దండాలు పెట్టి ఇప్పుడు ఘోరంగా మోసం చేస్తున్నారు. ' అని అన్నారు.

## భీమిలి బీచ్‌లో అక్రమంగా నిర్మాణాలు

### హైకోర్టు ఆదేశాలతో జివిఎంసి అధికారుల సర్వే

విశాఖపట్నం,ఫిబ్రవరి8: సీఆర్‌జడ్ నిబంధనలకు విరుద్ధంగా భీమిలి బీచ్‌లో నిర్మాణాలు చేపట్టారని హైకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీని విచారణ చేసిన కోర్టు విచారణకు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో భీమిలి బీచ్‌లో జీవీఎంసీ అధికారులు శనివారం సర్వే చేపట్టారు. సీఆర్‌జడ్, ఆర్‌డీవో, పీసీబీ, మున్సిపల్ అధికారులు సర్వేలో పాల్గొన్నారు. విశాఖ జిల్లా భీమిలి తీర ప్రాంతంలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జడ్) పరిధి ఎంతో సర్వే చేయాలని, అక్రమ నిర్మాణాలుంటే కూల్చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారంపై వారంలో నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. విశాఖ జిల్లాలో సీఆర్‌జడ్ పరిధిని తేల్చి, అందులో అక్రమ నిర్మాణాలను కూల్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక శాఖ అధికారులు మరొక శాఖపై బాధ్యతను నెట్టుకుంటూ అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ఇకనైనా మేల్కొనాలని ఘాటుగా వ్యాఖ్యానించింది. సీఆర్‌జడ్ పరిధిని తేల్చడానికి ఇబ్బందేంటని సూటిగా ప్రశ్నించింది. ఏపీ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఏపీసీజడ్‌ఎంఎ), జీవీఎంసీ కమిషనర్, విశాఖ జిల్లా కలెక్టర్‌తో కమిటీని ఏర్పాటు చేసింది.నిబద్ధత గల అధికారుల బృందంతో సర్వే చేయించాలని కమిటీకి స్పష్టం చేసింది.

## వెటర్నరీ వైద్య విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత




తిరుపతి(విజయ సారథి):ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయూష్ వైద్య విద్యార్థులకు అందజేస్తున్న మాదిరిగా తమకూ స్టయిఫండ్ ఇచ్చేలా కృషిచేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితను ఏపీ వెటర్నరీ స్టూడెంట్స్, గ్రాడ్యుయెట్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. శనివారం బీసీ సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులపై సమీక్షించడానికి వచ్చిన మంత్రి సవితను నగరంలోని పద్మావతి గెస్ట్ హౌస్ లో వెటర్నరీ వైద్య విద్యార్థులు కలిసి వినతిపత్రమందజేశారు. ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయూష్ వైద్య విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున స్టయిఫండ్ పెంచి ఇస్తోందన్నారు. వారి మాదిరిగానే తమకూ స్టయిఫండ్ వచ్చేలా కృషి చేయాలని, ఈ విషయం సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లాలని వారు మంత్రిని కోరారు. అనంతరం పలు సమస్యల పరిష్క రించాలని కోరుతూ మంత్రికి వినతి పత్రమందజేశారు. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధిలో తమ పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. దీనిపై మంత్రి సవిత స్పందిస్తూ, వెటర్నరీ వైద్య విద్యార్థుల సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ వెటర్నరీ స్టూడెంట్స్, గ్రాడ్యుయెట్స్ అసోసియేషన్ ప్రతినిధులు పి.నష్వర్ ఖాన్, కేవీ ధర్మతేజ, ఎం.గుణ కౌశిక్, లోకేశ్ సాయి, రమేశ్, జితేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కువైట్ వేధింపులు తాళలేకపోతున్నా

### రక్షించాలని మంత్రికి వేడుకోలు

అమరావతి,ఫిబ్రవరి8:ఉపాధి కోసం కువైట్ వెళ్లి పని ప్రదేశంలో తాను పడుతున్న ఇబ్బందులను బాధితురాలు తెలిపింది. బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం కువైట్‌కు వెళ్లిన ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది 'నన్ను చాలా ఇబ్బందులు పెడుతున్నారు.. కాపాడండి' అంటూ వీడియోలో వాపోయింది. చాలీచాలని జీతాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవుల కష్టాల కడలి నుంచి గట్టెక్కడానికి ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారు. ఇబ్బందుల్లో ఉన్నామంటూ బాధితులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు. తాజాగా



కోనసీమ జిల్లాకు చెందిన మహిళ వీడియో అందరినీ కదిలిస్తోంది. బతుకుదెరువునకు కువైట్ వెళ్లిన ఓ మహిళకు అగచాట్లు తప్పలేదు. తనను ఓ గదిలో బంధించి చిత్రహింసలు పెడుతున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తన ఏజెంట్ తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని తెలిపింది. తనను కువైట్ తీసుకెళ్లిన ఏజెంట్ పెట్టే బాధలు భరించలేక స్వదేశానికి రప్పించేలా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకోవాలని వేడుకుంటూ ఆ మహిళ వీడియో విడుదల చేసింది. కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు ఆరు నెలల క్రితం ఓ ఏజెంట్ ద్వారా కువైట్‌కు వెళ్లింది. అక్కడ ఇళ్లలో పని చేసేందుకు ఓ ఏజెంట్ బాధితురాలని నియమించాడు. అక్కడ ఇళ్లలో పరిమితికి మించి పనులు చెప్పడంతో బాధిత మహిళ ఆ పనులు చేయలేకపోయింది. పనిలో నుంచి తీసేసి రూ.2 లక్షలు కట్టే వరకు వదిలేది లేదని ఆ ఏజెంట్ గదిలో బంధించాడు. తన పరిస్థితిని వివరిస్తూ కాకినాడ జిల్లా ఉప్పాడలోని తన కోడలు దుర్గకు ఆ మహిళ వీడియో పంపించింది. ఈ వీడియో చూసిన వారు బంధుమిత్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత మహిళను స్వదేశానికి తీసుకు వచ్చేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్తున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు. మరికొందరేమో పని ప్రదేశంలో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉపాధి పేరుతో ఆయా దేశాలకు తీసుకెళ్లిన తర్వాత పని ఇప్పించకపోవడం, లేదా ఎవరూ చేయలేని అతికష్టమైన పనులను అప్పగిస్తూ బాధితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్న ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువ అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు కువైట్, మస్కట్, సౌదీ వెళ్లి అక్కడ మోసపోయి.. దేశం కాని దేశంలో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా, ఉపాధికోసం కువైట్‌కు వెళ్లి.. అక్కడ నరకయాతన అనుభవిస్తోన్న కొంతమంది బాధితులను ఏపీ ప్రభుత్వం క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చింది. అలాగే కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు అనే మహిళ కూడా పనిచేసే చోట తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను వీడియో ద్వారా వివరించింది.

## శాసన మండలి ఎన్నిక నుంచి పారిపోయిన వైసీపీ

### ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ జీవీ రెడ్డి

అమరావతి,ఫిబ్రవరి8: రాష్ట్రంలో జరుగుతున్న శాసన మండలి ఎన్నికల బరి నుంచి వైసీపీ ఎందుకు తప్పుకుందో సమాధానం చెప్పాలని ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ జీవీ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా గుంటూరు జిల్లా మాచర్ల టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం వైసీపీ ఈవీఎంలపై ఆరోపణలు చేసిందని, ఇప్పుడు శాసనసమండలి ఎన్నికలు బ్యాలట్ పేపర్లో జరుగుతాయని, కనుక వైసీపీ తాను చేసిన ఆరోపణలు నిరూపించుకునేందుకు ఇది చక్కటి అవకాశం కదా అని అన్నారు. కానీ, ఇప్పుడు ఎన్నికల బరి నుంచి తప్పుకోవడంతో వారు చేసిన ఆరోపణలు నిరాధారమైనవిగా రుజువైందని చెప్పారు. రాష్ట్రాన్ని జగన్ ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం 9 నెలల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని ఆర్థిక సమస్యల దృష్ట్యా ఇచ్చిన హామీలు అమలులో కాస్త ఆలస్యం కావొచ్చు గానీ అమలు చేయబోమని చెప్పడం లేదని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని ఏదో తెలియని గందరగోళంలో ప్రజలు బతికారని, నేడు సగర్వంగా రాష్ట్ర నడిబొడ్డున ఉన్న అమరావతి రాజధాని అని ప్రజలు తలెత్తుకు తిరిగేలా చేశామని చెప్పారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా రెచ్చగొట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని జీవీ రెడ్డి ఆరోపించారు. కూటమి నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించుకోవాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. సమావేశంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఢిల్లీ విజయంతో ఎపిలో బిజెపి సంబరాలు

### జైలుపార్టీకి చరమగీతం పాడారన్న శ్రీనివాసవర్మ

అమరావతి,ఫిబ్రవరి8: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించడంతో ఏపీలోని పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠం కైవసం చేసుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. 'ఢిల్లీ గడ్డ భాజపా అడ్డా' అంటూ నినాదాలు చేశారు. విజయవాడలోని భాజపా కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు. సామాన్యుల పార్టీగా ప్రారంభమై.. అవినీతి ఊబిలో కూరుకుపోయిన ఆప్ పార్టీకి అన్ని వర్గాల ఓటర్లు గుణపాఠం చెప్పారని అన్నారు. అవినీతి, కుంభకోణాలు, వారసత్వ, జైలు పార్టీలకు ఢిల్లీ ప్రజలు చరమగీతం పాడారని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమలం జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేసిన అందరినీ 'ఎక్స్' వేదికగా ఆయన అభినందించారు. లక్ష్య సాధనలో అఖండ విజయం సాధించిన విజేతలకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం ప్రజలకే చెందుతుందని ఆ పార్టీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ప్రజలంతా నిబద్ధతతో శ్రమించి భాజపాను గెలిపించారని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. సుపరిపాలన, మౌలిక వసతుల కల్పన, కాలుష్య రహిత యమునను ప్రజలంతా ఆశించారని, పేదలకు ఇళ్లు, శుభ్రమైన తాగునీటి వసతులను కోరుకున్నారని అన్నారు. కులమతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలంతా భాజపాపై తిరుగులేని విశ్వాసం ఉంచారని తెలిపారు. ఢిల్లీ ప్రజలు, భాజపా కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com